నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం, 22 ఫిబ్రవరి 2026
పేజీలు 19




### ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు

## బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

- మునుపెన్నడూ లేని విధంగా బ్రహ్మోత్సవాలు
- కోనేరును సైతం తాత్కాలికంగా భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తాం
- విద్యుత్, పారిశుద్ధ్య సమస్య లేకుండా నిరంతరంగా చర్యలు చేపట్టాలి
- బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

02



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది మరింతగా స్వామి బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై అధికారులు, పట్టణ ప్రముఖులతో సమీక్షా సమావేశాన్ని కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా..ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుంచి మార్చి 13వ తేదీ వరకు పక్షం రోజుల పాటు జరగనున్నాయని తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది మరింత మెరుగ్గా నిర్వహిద్దామన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొంటారని తెలిపారు. భక్తులకు దృష్టిలో ఉంచుకొని తిరుమాడ వీధులతో పాటు కదిరి పట్టణాన్ని పరిశుభ్రతగా ఉంచాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గం అధికారులదే అన్నారు.

### అట్టహాసంగా

## గవిమఠం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





ఆధ్యాత్మిక శైవ క్షేత్రం గవి మఠం స్వాగత ద్వారం

- అట్టహాసంగా గవి మఠం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- పంచమి శనివారం రాత్రి కంకణ ధారణముతో ఉత్సవాలకు శ్రీకారం
- ఫిబ్రవరి 24వ తేదీ మంగళవారం పీఠాధిపతుల అడ్డ పల్లకి మహోత్సవం
- ఈ నెల 26వ తేదీ గవి మఠం బ్రహ్మ రథోత్సవం... 27వ తేదీ లంకా దహనం

3లో



గవి మఠంలో కొలువైన చంద్రమౌళీశ్వర స్వామి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక శైవ క్షేత్రం శ్రీ గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవాలకు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ మాసం పంచమి శనివారం రాత్రి అట్టహాసంగా అంకురార్పణ జరిగింది. గవి మఠం 8వ పీఠాధిపతులు శ్రీ జగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు గవి మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది తొలుత గంగపూజ, అనంతరం కంకణ ధారణముతో ఉత్సవాల్లో మొదటి ఘట్టానికి శ్రీకారం చుట్టారు. నేడు షష్టి ఆదివారం రాత్రి చంద్రమౌళీశ్వరుడు నాగాభరణం వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 23వ తేదీ సప్తమి సోమవారం రాత్రి స్వామి నెమలి వాహనంపై విహరించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అడ్డ పల్లకి మహోత్సవం ఫిబ్రవరి 24వ తేదీ అష్టమి మంగళవారం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీ జగద్గురు చెన్న బసవ రాజేంద్ర మహా స్వాములు బూదగవి గ్రామం ఉపమఠం నుంచి పూజా కార్యక్రమాలు ముగించుకొని పట్టణంలోని వెలిగొండ రాస్తా వద్ద ఉన్న విడిది మంటపమునకు చేరుట ఆనవాయితీగా వస్తోంది. అక్కడ ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వాములు, ఆదోని చౌకి మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి చెన్న బసవ రాజేంద్ర స్వాములకు పాదపూజ, తదుపరి సహాయ

### ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా ఇళ్ల నిర్మాణాలు

### ప్లానింగ్ ఒకలా నిర్మాణాలు మరోకలా

## అనుమతులు ప్లానింగ్.. నిల్




02

- హద్దులు దాటి రోడ్లపై, ప్రభుత్వ స్థలాలపై నిర్మాణాలు చేపడుతున్న నో యాక్షన్ !
- ఇష్టానుసార నిర్మాణాలతో అవస్థలు పడుతున్న ప్రజలు, వాహనదారులు
- దీనిని అడిగేదెవరు.. ఆపేదెవరు ?
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఎవరికి ఉన్నటువంటి హద్దులలో వారు నిర్మాణాలు చేపట్టకుండా ఒక ప్లానింగ్ ప్రకారం కట్టుకోకుండా ఆశకు హద్దు లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో ప్రజలు వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అన్నీ తెలిసినా అక్రమ నిర్మాణాలు కళ్ళకు కనపడుతున్నా చూసి చూడనట్లుగా ఉంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ తంతు గుంతకల్ లో నిత్యం జరుగుతూనే ఉంది.

**ఎవరు ఆపుతారులే అన్న ధీమాతో నిర్మాణాలు :**

గుంతకల్ లో సంత మార్కెట్ ఏరియా ఎప్పుడు రద్దీగా ఉంటుంది. మార్కెట్ వెనుక భాగాన తులసి హోటల్ పక్కన ఒక ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. వారికి ఉన్నటువంటి హద్దులు మరిచి రోడ్డుపై నిర్మాణాలు చేపడుతున్నారు. అంతేకాకుండా నిర్మాణాలకు కావలసిన రాళ్లను ఇసుకను సిమెంటును రోడ్డులో అడ్డంగా వేస్తున్నారు. ఆ ఇంటి నిర్మాణానికి ముందు ఉన్న పాత ఇంటిని కూల్చేటప్పుడు



## పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..** నగరంలో పారిశుద్ధ్య పనులను శనివారం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ ఆకస్మిక తనిఖీ చేశారు సుభాష్ రోడ్, గాంధీ బజార్, పాత ఊరు కూరగాయల మార్కెట్, గుత్తి రోడ్, వేణుగోపాల్ నగర్, రామచంద్ర నగర్ ఫ్లై ఓవర్, ఫస్ట్ రోడ్డు నీలిమ టాకీస్ ఏరియా, రెండవ రోడ్డు, కళ్యాణ్ దుర్గం రోడ్డు, రాంనగర్ 80 ఫీట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు రహదారులపై పెద్ద పెద్ద చెత్త కుప్పులను పరిశీలించారు. వ్యాపారస్తులు రహదారులపై చెత్త వేయకుండా చెత్తకుండీలలో వేయాలని సూచించారు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణను ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించారు అలాగే నగరంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ ఆకస్మికే తనిఖీ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ రాజశేఖర్ హెల్త్ ఆఫీసర్ బిఎల్ నరసింహ సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

## సభ్యత్వంలో పుట్టపర్తిని
# అగ్రస్థానంలో నిలుపుదాం..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదులో పుట్టపర్తి నియోజకవర్గం ను అగ్రస్థానంలో నిలుపుదామని నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మార్చి 10వ తేదీ వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేపట్టడం జరుగుతుందని, నియోజవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించి నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తామన్నారు. 400 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా 5 లక్షల వరకు ఉంటుందని, మూడు సెక్టార్ లు విభజించి సభ్యత్వ నమోదు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉద్యమ, సాధక, ప్రదాత పేరుతో 13 రోజులపాటు సభ్యత్వ నమోదులు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐటీ వింగ్ ఇంచార్జ్ విష్ణువర్ధన్, నియోజకవర్గంలోని కన్వీనర్లు జయరాం, మేకల ఈశ్వర్, మహేష్, సోము, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు
# బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

▸▸ మొదటి పేజీ తరువాయి



అలాగే విద్యుత్ శాఖ అధికారులు చిన్నపాటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామి భృగుతీర్థం పనులు ఆలస్యమవుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా కోనేరును సైతం అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తిరుమాఢ వీధుల్లో పరిశుభ్రతగా ఉంచాలన్నారు. ఇది మన ఊరును అని, మన స్వామివారి ఉత్సవాలకు అత్యాద్భుతంగా నిర్వహిద్దామని తెలిపారు. పక్షం రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతి రోజూ రాత్రి సమయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలని ఆలయ ఈఓను ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి, డీఎస్పీ శివనారాయణస్వామి,మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, ఆలయ అర్చకులు ఎ.వి. నరసింహాచార్యులు, ఎ.వి. పార్థసారథి ఆచార్యులు, కుమారస్వామి, వైస్ చైర్మన్ రాజశేఖరాచారి, న్యాయవాది నాగేంద్రప్రసాద్, మాజీ ఆలయ కమిటి చైర్మన్ రెడ్డెప్ప,ముస్లిం సోదరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అనుమతులు నిల్.. ప్లానింగ్ నిల్

▸▸ మొదటి పేజీ తరువాయి



ఎటువంటి జాగ్రత్తలు పాటించకపోవడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిపై పడటంతో ఆ వ్యక్తి మరణించాడు. ఇప్పుడు అదే విధంగానే రోడ్డులో అడ్డంగా వేయడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగానే రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో నూతనంగా అతిపెద్ద వస్త్ర దుకాణాలు ఏర్పడ్డాయి. అవి ఏర్పడినప్పటి నుంచి ఆ రోడ్డులో వెళ్లాలంటే నరకయాతనంగా మారింది. ఆ దుకాణాలను హద్దులు మరిచి నిర్మించారు. వాహనాలను నిలపడానికి ఆ దుకాణాల కింద ఏర్పాటు చేయకుండా అక్రమంగా నిర్మించారు. కొనుగోలు కోసం వచ్చిన వారు అనేక వాహనాలను ఆ దుకాణాల ముందు నిలుపుతున్నారు. దాంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా కసాపురం రోడ్డులో సంజీవ నగర్ లో ఒక యజమాని ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. అది ప్రస్తుతం నిర్మాణం పూర్తయింది. అయితే ఆ యజమాని తనకు ఉన్నటువంటి హద్దులలో నిర్మాణం చేయకుండా రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణం చేపట్టాడు. రోడ్డులో సిమెంట్ వేసి తనకు అనుకూలంగా మార్చుకున్నాడు. దాంతో వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు గుంతకల్లులో అనేకంగా ఉన్నాయి. ఇవన్నీ సంబంధిత అధికారులకు తెలిసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

### మా దృష్టికి రావడంతో నోటీసులు ఇస్తున్నాం..
### శ్రీనివాసులు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ :

అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు మా దృష్టికి రావడంతో వారికి నోటీసులు అందజేస్తున్నాం. రైల్వే స్టేషన్ రోడ్డులో ఉండే వస్త్ర దుకాణాలు వారి హద్దులలో వారు వేసుకున్నారు. ఆ దుకాణాల ముందు ఉండే వాహనాలు మాకు సంబంధం లేదు. కసాపురం రోడ్డులోని అక్రమంగా నిర్మించిన ఇంటినీ పరిశీలించి వారికి నోటీసులు అందజేస్తాం.

## రూ.25 లక్షల విలువైన బంగారు, వెండి
# ఆభరణాలు స్వాధీనం!!

### అంతర్ జిల్లా ఇళ్ల దొంగలు ఇద్దరు అరెస్ట్
### పాత నేరస్తుడిపై 15 కేసుల గుట్టురట్టు చేసిన త్రీటౌన్ పోలీసులు!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలో వరుస ఇళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.25 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో అర్బన్ ఉప పోలీసు అధికారి ఈ వివరాలను వెల్లడించారు. అరెస్టైన వారిలో బాష, కురుబ రామాంజినేయులు పాత నేరస్తుడు కాగా, అతనిపై ఇప్పటి వరకు సుమారు 15 కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇళ్ల దొంగతనాలతో పాటు ఫోక్సో కేసు, హత్య కేసు కూడా ఉన్నట్లు వెల్లడించారు.

### నిందితుల వివరాలు!!

నవోదయ కాలనీకి చెందిన బాష ప్రస్తుతం నగరంలోని కొట్టాలలో నివాసం ఉంటుండగా, మరో నిందితుడు వల్లెపు ప్రసాద్, శ్రీరామ్ నగర్ ప్రాంతానికి చెందినవాడు. వీరిద్దరూ జైలు పరిచయంతో కలిసి నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది

### స్వాధీనం చేసుకున్న సొత్తు!!

నిందితుల వద్ద నుంచి 143 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 500 గ్రాముల వెండి ఆభరణాలు, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ సుమారు రూ.25 లక్షలుగా అంచనా వేశారు.

**నేర పద్ధతి:** ఖాళీగా ఉన్న ఇళ్లను ముందుగా గమనించడం, యజమానులు బయటకు వెళ్లిన సమయాన్ని గుర్తించడం, రాత్రి వేళల్లో తక్కువ రాకపోకలు ఉన్న ప్రాంతాలను ఎంచుకోవడం వీరి ప్రధాన పద్ధతి. ఇనుప రాడ్లు, కట్టర్లతో తాళాలు, బీరువాలు పగులగొట్టి కేవలం బంగారు, వెండి ఆభరణాలనే అపహరించేవారు. నేర సమయంలో వాహన గుర్తింపు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు.

### అరెస్టు ఎలా జరిగిందంటే,.

ఖాళీ ఇళ్లలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు, 21-02-2026 న నడిమివంక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.
అర్బన్ ఉప పోలీసు అధికారి పర్యవేక్షణలో త్రీటౌన్, సీసీఎస్ పోలీసు సిబ్బంది సమన్వయంతో ఈ అరెస్టు జరిగింది. ఈ కేసు ఛేదనతో నగర ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని పోలీసులు తెలిపారు.

## మెడికల్ రీయంబర్స్‌మెంట్
## త్వరితగతిన అందించేందుకు
# చొరవ చూపండి

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను
### కోరిన ఏపీ ఎన్జీవో జీవో ప్రతినిధులు



**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 21:** నెలల తరబడి ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగులు మరియు పోలీసులు మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్స్ లో జాప్యం జరుగుతున్నందున వెంటనే మంజూరు చేయించండి అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా అధ్యక్షులు జక్కుల మాధవ వినతి పత్రం సమర్పించి కోరారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు ఏపీ ఎన్జీ,జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల మాధవ్ అధ్యక్షతన అనంతరం జిల్లా సర్వజన హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లేశ్వరి ని కలవడం జరిగింది. ప్రధానంగా గత ఏడు నెలల నుండి అనంతపురం ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగులు మరియు పోలీసుల వారి మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు చాలా జాప్యం జరుగుతున్నందున ఈ విషయంపై సూపర్నెంట్ ని కలిసి సమస్య తీవ్రత గురించి వివరించగా వెంటనే స్పందించి ఒక నెల రోజుల లోపల బిల్లులన్నీ క్లియర్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందిలి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా ఏ డి,ఏ ఓ ని మరియు మా సిబ్బందిని మరియు హెచ్ ఓ డి లతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగులకు సంబంధించినటువంటి మెడికల్ రియంబర్స్మెంట్ ఉత్తర్వులు త్వరితగతిన చెల్లించాడానికి తగు చర్యలు తీసుకుంటామని ఏపీ ఎన్జీవో నాయకత్వానికి తెలపడమైనది. ఈ సమావేశంలో పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ బాబు గారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు మరియు అనంతపురం జిల్లా సెక్రెటరీ రవికుమార్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీధర్ బాబు ప్రవీణ్, వంశీ,హరికృష్ణ, పుట్టపర్తి సిటీ అధ్యక్షులు దేవేంద్ర నాయకులు సూరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల తోడ్పాటుతో చెత్త రహిత పంచాయతి సాకారం

### ఉరవకొండలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఎక్కడా చెత్త వేయకుండా ప్రజలు తమ వంతు తోడ్పాటు అందించాలని, దీంతో ఉరవకొండ చెత్త రహిత పంచాయితీగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఉరవకొండలో పంచాయతీ అధికారులు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దఫా ప్రధాన కూడళ్ళు, బహిరంగ ప్రదేశాలను చెత్తరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు బస్టాండ్, మార్కెట్, దేవాలయాలు, రద్దీ ప్రాంతాల్లో ఎక్కడ చెత్త వేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి క్లాప్ మిత్రులకు ఇవ్వాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప హరిత రాయబారుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ అభివృద్ధి అధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించి పంచాయతీకి ఆదాయాన్ని చేకూర్చాలని, అప్పుడే ఉరవకొండను స్వచ్ఛ పంచాయితీగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. స్వచ్ఛత కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. హరిత రాయబారులు అనుకోని విధంగా ప్రమాదం జరిగి మరణిస్తే, వారు రూ.5లక్షల ప్రమాద భీమా పొందేందుకు అర్హులని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం జయప్రకాష్ గౌడ్, పంచాయతీ మేస్రీలు లేపాక్షి, మహేష్, కరెంట్ గోపాల్, హరిత రాయబారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అబ్దుల్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## మద్యం షాప్ తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం కేంద్రంలోని గల మద్యం షాపును ప్రొఫెషనల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 180ఎంఎల్ బ్రాందీ బాటిలను కెమికల్ టెస్ట్ కు పంపినట్లు ఆయన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్, సిఐ ఉమాబాయి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గవి మఠం
# బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మొదటి పేజీ తరువాయి

కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తన చేతుల మీదుగా స్వామివారి పాదపద్మములకు బంగారు గండ పెండేరాన్ని తొడిగి, స్వామి ఆశీర్వచనం తీసుకుంటారు. తదనంతరం అక్కడి నుంచి పట్టణ పురవీధుల వెంబడి గవి మఠం వరకు వేలాదిమంది భక్తజన సందోహం నడుమ గ్రామోత్సవం వేడుకగా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 25వ తేదీ నవమి బుధవారం మధ్యాహ్నం మహాగణారాధన, అదే రోజు రాత్రి బసవేశ్వర వాహనోత్సవం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 26వ తేదీ దశమి గురువారం సాయంత్రం బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన మహా రథోత్సవం, 27వ తేదీ ఏకాదశి శుక్రవారం రాత్రి లంకా దహనం, ఆఖరుగా ఫిబ్రవరి 28వ తేదీ ద్వాదశి శనివారం అశ్వ వాహనం, వసంతోత్సవంతో గవి మఠం బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. భక్తుల సదుపాయాల కల్పనకు ఏర్పాట్లు : గవి మఠం బ్రహ్మోత్సవాలు 8 రోజులపాటు జరగనున్న నేపథ్యంలో దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటివరకు ఉత్సవాలకు సంబంధించి పూర్తి వివరాలను ఖరారు చేస్తూ బుక్లెట్, గోడపత్రికలు, కరపత్రాలు ముద్రించి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ గవి మఠం 8వ పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు స్థానిక అధికార, ప్రతిపక్ష నాయకులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు, పట్టణ ప్రముఖులకు గవి మఠం సిబ్బంది సాధర స్వాగతం పలికారు. విద్యుత్తు దీపాల అలంకరణకు అవసరమైన ప్రత్యేక వైరింగ్ పనులు చక్క పెడుతున్నారు. భక్తులకు


గవి మఠం 1వ పీఠాధిపతులు జగద్గురు కరిబసవ రాజేంద్ర స్వాములు

అవసరమైన సదుపాయాల కల్పన పై గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. భక్తులకు కనీస అవసరాలైన తాగునీరు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు పై దిశా నిర్దేశం చేశారు. అగ్నిమాపక అధికారులు అప్రమంతంగా ఉండాలని, రథోత్సవం రోజున విద్యుత్ అధికారులు నిర్దేశిత సమయానికి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సూచించారు. అనంతరం గవి మఠం ప్రాంగణంలో బ్రహ్మరథం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లను ఆర్డిఓ శ్రీనివాస్ తహసిల్దార్ భోగన్న గౌడ్, అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు, ఎంపీడీవో రవి ప్రసాద్, అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య, ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, జేఈ ఐజయ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తి తో కలిసి పరిశీలించారు. గవి మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ బ్రహ్మోత్సవాలు సజావుగా జరిపేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు చొరవతో అన్ని శాఖల అధికారులు, వీరశైవ సంక్షేమ సమాజం, పట్టణ ప్రముఖులు, యావన్మంది సలహాలు సూచనలతో ముందుకు సాగుతున్నారు.

## బ్యాంక్ సమస్యలను లోక్ అదాలత్ లో
# పరిష్కరించుకోండి

### అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ



హిందూపురం మేజర్ న్యూస్: - బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను రికవరీ చేసే విషయంలో రాజీమార్గం ద్వారా లోక అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, న్యాయవాదులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు మార్చి 14వ తేదీన మెగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బకాయిలకు సంబంధించి నోటీసులు జారీ చేసి రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని అవకాశం ఉందన్నారు. ఇందుకోసం ఆయా బ్యాంకర్లు ముందుగానే రుణాలు తీసుకున్న వ్యక్తులకు నోటీసులు అందజేయాల్సి ఉంటుందన్నారు. సాధ్యమైనంత ఎక్కువగా సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్, బిఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల కూడా రాజీ మార్గంలో కేసులను పరిష్కారం ఇస్తే నోటీసులు అందజేసి పరిష్కరించుకోవచ్చన్నారు. ఇకపోతే న్యాయవాదులు కూడా కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా లోక్ అదాలత్ లో సివిల్ కేసులను కనీస స్థాయిలో పరిష్కరించేందుకు ముందుకు రావాలని సూచించారు. దీనికి తోడు భరణం, ప్రమాద బీమా తదితర రాజీ కాదగిన కేసులను కూడా పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో వివిధ బ్యాంకుల మేనేజర్లతో పాటు ఏపీపీ గోపాలకృష్ణ, ఏజీపీ రామచంద్రప్ప, న్యాయవాదులు సుదర్శన్, రాజశేఖర్, సిద్ధూ, శ్రీనివాస్ రెడ్డి, కోదండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వారికి
# జాబ్ కార్డులు!

### కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు అధికారుల తీరు
### సామాజిక తనిఖీలో ఉపాధిహామీ అవినీతి
### పనులు చేయకున్నా చేసినట్లు మస్టర్లు

**గుత్తి, మేజర్ న్యూస్** : కొండలు తవ్వి ఎలుకలు పట్టినట్లు సామాజిక తనిఖీలుచేసిన అధికారులు తీరుపై ఆరోపణలు వస్తున్నాయి. మండల వ్యాప్తంగా రూ.13కోట్లు పనులు చేసై కేవలం రూ.50వేలు మాత్రమే రికవరి బయటపడ్డాయి. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి పథకం కింద 2024ఏప్రిల్ నుంచి 2025మార్చి వరకు జరిగిన పనులపై నేల రోజులు సామాజిక తనిఖీలు చేపట్టిన వాటిపై శనివారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ ప్రభాకార్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తనీఖీ ప్రజా వేదిక




కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా, అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన ఉపాధి పనులు పరిశీలించిన డిఆర్పీలు అధికారులు కు చదివి వినిపించారు. 13కోట్లు రూపాయలు పని చేసై కేవలం రూ 50.470వేలు రికవరి లక్ష పై చిలుకు విచారణ చేయాలని అధికారులు తెలియజేశారు. తనీఖీలో బాగంగా కొన్ని పంచాయతీలలో 6సంవత్సరాల క్రితం చనిపోయిన వారికి అంగన్వాడీ టీచర్లకు స్థానికంగా లేని వారికి జాబ్ కార్డులు ఉండటమే కాకుండా ఏకంగా వారికి పనిచేసినట్లు బిల్లులు కూడా స్వాహా చేసినట్లు వేలుగులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, మద్దిలేటి టీఏ ఈసీ లు, టిఏ లు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనిమిరెడ్డి పల్లిలో అనంత బాల ఉత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని హనిమిరెడ్డిపల్లి రెడ్డి పల్లి ఎంపీయుపి పాఠశాలలో అనంతబాల ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో పాఠశాలకు విద్యార్థిని తేజస్విని, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయంతో తన అద్భుత నటనతో ప్రథమ బహుమతి సాధించి అందని మెప్పించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని తీర్చిదిద్దిన గైడ్ టీచర్ అర్జున్ ను, ఎంఈఓ లు హరికృష్ణ, గోవిందరాజులు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మూర్తి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి సాధించిన విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేసి, చిన్నారికి అభినందనలు తెలిపారు. జిల్లా పంచాయతీరాజ్ విభాగం జనరల్ కార్యదర్శిగా పరమేశ్వర ఎంపిక





## మాతృ భాషను కాపాడుకోవాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : మాతృభాషను అందరూ కాపాడుకోవాలని, జీవనం కోసం పరభాషను నేర్చుకోవచ్చు, కానీ కన్నతల్లి వంటి మన తెలుగు భాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ తెలిపారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డి. ఆదినారాయణ అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నింటినీ రక్షించుకోవాలని, భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవవైవిద్యాన్ని కాపాడుకోగలమని గుర్తు చేశారు. బంగ్లాదేశీయులు చేసిన ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. సంస్కృతిని, చరిత్రను పరిరక్షించే అత్యంత కీలకమైన సాధనాలు మాతృభాషలను ప్రోత్సహించడం వల్ల సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి వెంకటరాముడు, ఎం పరమేష్, కంప్యూటర్ అధ్యాపకులు ఎం సుధాకర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో
# ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్** : బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము, అన్న ప్రసాదము సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదమును స్వీకరించి ఆంజనేయస్వామి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధర రూ.5875లతో
# పప్పు శనగ కొనుగోలు

### మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య

**విడపనకల్, మేజర్ న్యూస్** : ప్రభుత్వం పప్పు శనగకు రూ.5875లు మద్దతు ధర ప్రకటించిందని, మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి త్వరలో రైతుల నుంచి పప్పు శనగ కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి హెచ్ తెలిపారు. శనివారం ఏవో హెచ్ పెన్నయ్య విలేకరులతో మాట్లాడారు. మండలంలో రైతులు పండించిన పప్పు శనగకు ప్రభుత్వం రూ.5875లు మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. ఏపీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ఆధార్ జిరాక్స్ తీసుకుని తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పప్పు శనగ అమ్మకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో హెచ్ పెన్నయ్య పిలుపునిచ్చారు.



# ఉద్యోగ, పోలీస్ సిబ్బందికి ఊరట

### ఏడు నెలల పెండింగ్ మెడికల్ బిల్లులు

### నెలలో క్లియర్ చేస్తామన్న సూపరింటెండెంట్

**అనంతపురం, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు మరియు పోలీస్ సిబ్బందికి సంబంధించిన మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంపై ఏపీ ఎన్జీ, జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల మాధవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జక్కుల మాధవ్ అధ్యక్షతన అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా సర్వజన హాస్పిటల్ సూపరింటెండెంట్‌ను కలిశారు. గత ఏడు నెలలుగా మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని సూపరింటెండెంట్‌కు వివరించారు.
సమస్యపై స్పందించిన సూపరింటెండెంట్, పెండింగ్‌లో ఉన్న అన్ని మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను ఒక నెల వ్యవధిలో క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కార్యదర్శి రవికుమార్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయక్, ప్రవీణ్, శ్రీధర్ బాబు, వంశీ, హరికృష్ణ, నర్సారెడ్డి,అనిల్, మురళి, పుట్టపర్తి సిటీ అధ్యక్షులు దేవేంద్ర, సూరి, మురళి తదితరులు పాల్గొన్నారు1

### ఆధ్యాత్మిక కాంతుల మధ్య

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ప్రతిష్ఠోత్సవం





**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** మండలంలోని నిడిగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవం మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలు ఉట్టిపడగా, ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. శాస్త్రోక్త విధానంలో శనివారం ఉదయం నుంచే ప్రతిష్ఠాపన హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు విజయ్ స్వామి తన బృందంతో వేద మంత్రాల మధ్య యాగశాలలో కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేసి ఆలయ మహోత్సవానికి శుభారంభం పలికారు. ఇదే సందర్భంలో వినాయక స్వామి, పెద్దమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠ కూడా ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమం అనంతరం భక్తులకు నారాయణ సేవగా అన్నదానం నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేసి విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మికోత్సాహాన్ని నింపాయి

## మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో దుద్దేకుంట గ్రామానికి చెందిన మారుతి అనే మహిళ శుక్రవారం మధ్యాహ్నం గంగవరం గ్రామానికి వ్యవసాయ పరికరాలు కోసం వెళ్లి పరికరాలు తీసుకొని తిరిగి దుద్దేకుంట గ్రామానికి వెళ్లడానికి బస్టాప్ నందు బస్సు కోసం వేసి చూస్తుండగా అదే సమయంలో దుద్దేకుంట గ్రామానికి చెందిన రుద్ర మరియు సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చి మేము దుద్దేకుంట గ్రామానికి వెళ్తున్నాం, బైక్ లో డ్రాప్ చేస్తామని చెప్పి బైక్ లో ఎక్కించుకొని గంగవరం దాటిన తరువాత ఇద్దరు వ్యక్తులు తమ కోరిక తీర్చమని, తనపై అసభ్యకరంగా ప్రవర్తించారని మహిళా ఫిర్యాదు చేయడం జరిగింది, మహిళా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని ఎస్ఐ శివ తెలిపారు.

# క్షణికానందం.. జీవితాంతం విషాదం

- -డ్రగ్స్ వాడకంపై విద్యార్థులకు పోలీసుల అవగాహన
- -డ్రగ్స్ నెట్‌వర్క్‌లో చిక్కుకోకండి.. కెరీర్‌ను కాపాడుకోండి
- -పోలీసుల 'సంకల్పం': డ్రగ్స్ రహిత విద్యార్థి లోకమే లక్ష్యం
- -యువత లక్ష్యం డ్రగ్స్ కాదు.. ఉన్నత శిఖరాలు
- -ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- - డీఎస్పీ నరసింగప్ప





**పరిగి మేజర్ న్యూస్:** విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో మంచి మార్గంలో నడవాలని పెనుగొండ డీఎస్పీ నరసింగప్ప సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం పరిగి మండలంలోని సేవా మందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, నూతన చట్టాలు వంటి అంశాలపై ఫ్లెక్సీలు మరియు చిత్రాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ డీఎస్పీ నరసింగప్ప, తహసీల్దార్ హసీనా సుల్తాన, సీఐ రాఘవన్, ఎస్సై రంగడు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరసింగప్ప మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాలకు పాల్పడితే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు. హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలను ఫ్లెక్సీలలో చిత్రాల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని-విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మూడవ సచివాలయ ఇన్చార్జి

# రవి పై దాడి..

**బెదిరింపులు, వేధింపులు**

**రవి ఫిర్యాదుతో.. నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఒకటో పట్టణ పోలీసులు**


ఏజెంట్ ఎర్రి వేషాలు...

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని మూడవ సచివాలయంలో ఒక సంఘటన చోటుచేసుకుంది. మూడవ సచివాలయ ఇన్చార్జి రవిపై ఎర్రిస్వామి అనే యువకుడు దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై ఒకటో పట్టణ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఎర్రిస్వామి నమ్మకంగా ఉంటూ సచివాలయానికి తరచుగా వస్తూ అన్ని పనులు చేయించుకుంటూ వచ్చాడని సమాచారం. సచివాలయంలో పన్నులు ఉన్నాయని చెబుతూ రవిని వెంటాడుతూ, లేనిది ఉన్నట్టుగా... ఉన్నది లేనట్టుగా డాక్యుమెంటేషన్ చేయాలంటూ ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది. అన్ని పత్రాలు సరిగా ఉంటేనే రికార్డుల ప్రకారం పని చేస్తామని రవి స్పష్టంగా చెప్పినప్పటికీ, ఎర్రిస్వామి వినకుండా బెదిరింపులకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతంలో జరిగిన లావాదేవీలను ఆధారంగా చేసుకుని తాను లంచాలు ఇచ్చినట్టుగా తప్పుడు కథనాలు సృష్టించి, వాటిని వైరల్ చేస్తూ రవిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశాడని సచివాలయ సిబ్బంది తెలిపారు. ఈ క్రమంలో నిన్నటి దినం ఎర్రిస్వామి రవిపై నేరుగా దాడి చేసినట్టు ఫిర్యాదు నమోదైంది. ఘటన అనంతరం వన్ టౌన్ పోలీసులు వెతుకులాట ప్రారంభించగా నిందితుడు పరారైనట్టు సమాచారం. అయితే చివరికి పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. రవితో పాటు సచివాలయ ఉద్యోగులు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాసేవలో ఉన్న ఉద్యోగులను బెదిరిస్తూ, దాడులకు పాల్పడటం పట్ల సచివాలయ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతూ,



## మూలవిరాట్ అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

### మనవరాలు కేశఖండనలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** మూల విరాట్ ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే సురేంద్రబాబు దర్శించుకున్నారు. అనంతరం మనవరాలు కేశఖండన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సురేందర్ బాబు సోదరుడు ఎర్రి స్వామి మనవరాలు కేశఖండన మహోత్సవ కార్యక్రమం హోలహర్వి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు సోదరులు, ఎర్రి స్వామి చిట్టిబాబు, ఎమ్మెల్యే తనయుడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు.

### బెలుగుప్ప గ్రామంలో శ్రీ కృష్ణదేవరాయల

# జయంతి వేడుకలు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ విఘ్నేశ్వర దేవాలయం ఆవరణంలో శనివారం సాయంత్రం శ్రీ కృష్ణదేవరాయల 555జయంతి వేడుకలు బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ కృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బలిజ సహోదరులు మాట్లాడుతూ రాయల వారసులై పుట్టడం మనకు గర్వకారణమని, దేశంలో ఎంతమంది రాజులు ఉన్నా మన శ్రీకృష్ణదేవరాయలకు ఉన్న ఖ్యాతి మరవరికీ లేదని, శ్రీ కృష్ణదేవరాయలు వారి పరిపాలన దేశంలోనీ రాజులందుకీ ఆదర్శం అని, రాయల పేరుగాంచిన పరిపాలన దక్షుడు, రాజనీతిజ్ఞుడు, ధర్మవర్తనుడుఅని, రాయలవారు సాహితీ వేత, ఆయన "ఆముక్త మాల్యద" అను ఒక గొప్ప రాజనీతి గ్రంథాన్ని రచించాడనీ, రాయలవారు తెలుగు భాష పై ఎనలేని ప్రేమని, రాయలవారు చెప్పిన దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడిని ఈనాటికీ, కవులందరూ ఆచరణతో చూపుతున్నారని, రాయలవారి ఆస్థానంలో అష్ట దిగ్గజములు ఆనేడి ఎనిమిది మంది పండితులు ఉండేవారని, వారు హంపిని రాజధానిగా చేసుకుని 1509 నుండి 1929 వరకు పరిపాలించారని, ఆయనకు ఆంధ్రభోజుడు, కన్నడ రాజ్య రమా రమణ, కవిపుంగవ, ఆంధ్ర ప్రతి అని బిరుదులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా గోవింద, అనిల్ కుమార్, మోపిడి గోవిందరాజులు, గానిగి ఆంజనేయులు, చిక్కన్న, శంకర నారాయణ, తిప్పయ్య, రామాంజనేయులు, సురేష్, నాగరాజు, రాజగోపాల్, రంజిత్, తేజ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

**తలుపుల, మేజర్ న్యూస్:** గ్రామాల ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం చేయడానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని ఈదులకుంట్లపల్లి పంచాయతీ మంగివాండ్లపల్లి గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ముఖ్యంగా పింఛన్లు మంజూరు కోసం వినతులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. మరో రెండు నెలల్లో కొత్త పింఛన్లు దరఖాస్తు చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పిస్తున్నారని



**అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తాం**
**వెనుకబాటు తనానికి గురవుతున్న పంచాయతీని అభివృద్ధి చేస్తాం**
**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పంచాయతీలోని గ్రామాలు వెనుకబాటుతనానికి గురయ్యాయని, గ్రామాల అభివృద్ధికి ఏం చేస్తే అభివృద్ధి చెందుతాయని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని పంచాయతీని అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే కందికుంట సమావేశంలో పేర్కొన్నారు. వైసిపి హయాంలో పాలకులు ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్య పరిచార న్నారు. కూటమి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల చెంతకే పాలన వెళ్లడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం



అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ఉన్న కొద్దిపాటి సమయంలో దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో సహేతుకమైన అర్జీలు ఇస్తే వెనువెంటనే పరిష్కారానికి చర్ల చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మేడ శంకర్, కో కన్వీనర్ వీరబార్గ వరెడ్డి, ఎంపీడీవో నసీమా, సర్పంచ్ కుమారి భాయి, దేవేంద్ర, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, మాజీ కో కన్వీనర్ రాజారెడ్డి, గంగరాజు ముబారక్, మాజీ సర్పంచ్ రామమోహన్, ఏఎస్ ఐ గుర్రప్ప, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 104 మంది లబ్ధిదారులకు 75, 72,911 లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

## విద్యార్థినులకు కంటి పరీక్షలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేవి రెడ్డిపల్లి సమీపంలో గల మోడల్ స్కూల్ యందు శనివారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. విద్యార్థినీల కు కంటిపరమైన సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తేవాలని మెరుగైన వైద్యం అందించలో తోడ్పాటు కల్పిస్తామన్నారు. వైద్యులు అనురాధ, సూపర్వైజర్ సుధాకర్, గణేష్, ఎం ఎల్ హెచ్ పి హరిత, ఏఎన్ఎం లక్ష్మి, నరసమ్మ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం యందు ఉదయం నుంచి ఆలయ శుద్ధి, అలం కరణ, అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప,దీప నైవేద్యం సమర్పించి భక్తాదులకు స్వామి వారి దర్శన భాగ్యం కలిపించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణతో క్రిక్కిరిసింది. మండలకేంద్రంలోని గీతా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆధ్యాత్మిక నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొన్నారు.

## 11,987 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో 11,987 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 23.97 ఎండబ్ల్యూపి సామర్థ్యంతో ఉచిత సోలార్ రూఫ్‌టాప్ లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం చేసే కుటుంబాలకు ఈ అవకాశం లభిస్తుందన్నారు. హిందూపురం, కదిరి, పుట్టపర్తి డివిజన్లలో సర్వే పనులను వెంటనే పూర్తి చేయాలని, వెండర్లు మరియు విద్యుత్ అధికారులు సమన్వయంతో ఫీజిబిలిటీ క్లియరెన్స్, మీటర్ ఏర్పాటు, సింక్రనైజేషన్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఫీల్డ్ స్థాయిలో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, లక్ష్యాలను సమయానికి సాధించాలన్నారు. మీటర్ల ఏర్పాటు, సింక్రనైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని,అర్హులైన పేద కుటుంబాలకు విద్యుత్ ఖర్చులను తగ్గించి, ఉచిత సౌర విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ సదుపాయం అందించి, వారి విద్యుత్ ఖర్చులను తగ్గించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

## పీడియాట్రిక్ సర్జరీ డిపార్ట్మెంట్‌కు కొత్తగా పీజీ సీట్లు మంజూరు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల లోని సూపర్ స్పెషాలిటీ విభాగం పీడియాట్రిక్ సర్జరీ కు 2025 –26 విద్యా సంవత్సరానికి గాను నేషనల్ మెడికల్ కమిషన్ కొత్తగా 4 పీజీ సీట్లను మంజూరు చేసింది. ఈ సందర్భంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ జి చలపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి మృదుల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి స్వాతి, ట్యూటర్ డాక్టర్ భాస్కర్, ఎన్ఎంసి కమిటీ సభ్యులైన డాక్టర్ మధుసూదన్, డాక్టర్ ప్రవీణ్ దీన్, డాక్టర్ ప్రవీణ, తదితరులు ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, సూపరిండెంట్ ఆచార్య డాక్టర్ మల్లీశ్వరి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపరిండెంట్ ఆచార్య డాక్టర్ బెనెడిక్ట, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ ఎస్ షారోన్ సోనియా, డాక్టర్ టి మధు, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.





## సర్పంచ్ చొరవతో చేతిపంపునకు మరమ్మతులు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలం లోని మునగలవారిపల్లి గ్రామం నందు శని వారం చేతి పంపు పనిచేయకపోవడంతో సమాచారం అందించిన వెంటనే స్థానిక సర్పంచ్ గజ్జల సిద్ధార్థ రెడ్డి స్పందించి, తక్షణం మరమ్మత్తులను చేయాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ చొరవతో చేతి పంపు బోరు మరమ్మతు లను తక్షణం పూర్తిచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ సిద్ధార్థ రెడ్డికి, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,మెకానిక్ రహీం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి పార్టీల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో తిరుమల లడ్డు కల్తీ పై వైయస్ఆర్సీపీ చేస్తున్న అవాస్తవాలు, అబద్ధ ప్రచారాలు, నిన్న శాసన మండలి లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీలు లు చెప్పులేసుకొని దేవుడి పటాలను పట్టుకొని పవిత్రమైన అసెంబ్లీ లో ప్రవేశించడాన్ని నిరసిస్తూ, ప్రతిపక్షానికి మంచి బుద్ధిని ప్రసాదించమని, ఈ రోజు చిలమత్తూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం లో కూటమి పార్టీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హిందూదేవుళ్లపై ప్రతిపక్ష నాయకుల అహంకారపూరిత వైఖరిని ఖండించడం జరిగింది హిందూ దేవుళ్ళను రాజకీయాలకు వాడుకునే సంస్కారాన్ని వీడాలని, తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైకాపా ప్రభుత్వం చేసిన పాపాలకు వైకాపా నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు ఆదేవుడితో పెట్టుకుంటే పుట్టగతులు లేకుండా పోతాయని హెచ్చరించారు వైసీపీ నాయకులు హిందూ మతస్తుల మనోభావాలతో ఆడుకోవడం ఇకనైనా ఆపాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ శ్రీనివాస్, జనసేన కన్వీనర్ ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అశ్వర్థప్ప,లక్ష్మీనారాయణ యాదవ్ ,రమణ, శ్రీదేవి, ముద్దన్న, గంగప్ప, బయప రెడ్డి, వేమనారాయణ,చెన్నమ్మ, విశ్వనాథ రెడ్డి, భాస్కర్, మంజునాథ్, చంద్ర, కృష్ణమూర్తి, నారాయణ స్వామి, మూర్తి, వెంకటేష్, నాగరాజు శ్రీరామిరెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేష్, శ్రీనివాసులు, సురేష్, సతీష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రణయ్ చిన్నపిల్లల ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ పి జి టి రోడ్డులో ఉన్న ప్రణయ్ చిన్నపిల్లల ఆసుపత్రిలో శనివారం ఆసుపత్రి వైద్యులు వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెంగళూరు రేయిన్ బో ఆసుపత్రి వైద్యురాలు శృతి అలంగట్ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న వారితో పాటు అలర్జీ సమస్యలతో బాధపడుతున్న చిన్నపిల్లలను ఈ వైద్య శిబిరంలో ఓపి రుసంతో సుమారు రూ. 5 వేలు విలువచేసే అన్ని వైద్య పరీక్షలను ఉచితంగా చేయడంతో పాటు వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు వెంకటరమణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న నానుడితో నాకు ఉన్న ఆదాయంలో పేదలకు సహాయం చేయాలని తలచి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బెంగళూరు నుంచి ఆయా వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులను తీసుకొచ్చి వైద్య సేవలు అందిస్తున్నానన్నారు. దీంతో పాటు న్యూరాలజీ, గుండె వైద్య నిపుణులతో మరింతమంది వైద్య నిపుణులను తీసుకొని వచ్చి వేలాది రూపాయలు బయట వెచ్చించి చేసే వైద్య పరీక్షలను తమ ఆసుపత్రిలో ఉచితంగా చేసి, వారికి అవసరమైన మందులను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చీపురు పట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత, అధికారులు

**- రాప్తాడు పీ.హెచ్.సిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం**
**- ఆసుపత్రి పరిశీలన, రోగులు, గర్భిణీ మహిళలకు పలకరింపులు**
**- పరిశుభ్రత లోపించినా... ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవన్న సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతి శనివారం నిర్వహించే స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చీపురు పట్టారు. రాప్తాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత ముఖ్య అతిథిగా ముందుగా అధికారులు, వైద్యులు, సిబ్బందితో కలిసి ఆమె పరిశుభ్రత చర్యలు చేపట్టారు. చీపుర్లు పట్టి ఆసుపత్రి ఆవరణాన్ని శుభ్రం చేశారు. అనంతరం అక్కడ చికిత్స కోసం వచ్చిన రోగుల్ని, గర్భిణీలు, బాలింతలను పలుకరించారు. ఇక్కడ వైద్యం ఎలా అందుతోంది.. వైద్యులు సమయానికి వస్తున్నారా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. గర్భిణీలతో మాట్లాడుతూ మీకు సమయానికి ఇవ్వాల్సిన టీకాలు ఇస్తున్నారా.. పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత అక్కడ ల్యాబ్ ను పరిశీలించి.. ఆసుపత్రిలో ఎలాంటి టెస్టులు చేస్తున్నారన్నది ఆరా తీశారు. ఆసుపత్రిలో వెలువడిన మినీ వేస్ట్, డిస్మాండిల్స్ వేర్వేరుగా చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛరథం, చెత్తసేకరణ ఆటోని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎక్కడ ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**- పదవ తరగతి వరకు మాతృభాషను అలవర్చుకోవాలి**
**- ప్రధానోపాధ్యాయుడు లయన్ వేణుగోపాలాచార్యులు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పదో తరగతి వరకు మాతృభాషను ఒక మాధ్యమంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యా యులు లయన్ వేణుగోపాలాచార్యులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ధర్మవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ మా కన్నతల్లికి మంగళారతులు అన్న గీతంతో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని చైర్మన్ లయన్ వేణుగోపాలాచార్యులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని అభివృద్ధి దిశలో నడపడానికి తెలుగు భాష మాధ్యమం ఎంతో ఉపకరిస్తుందన్నారు. డాక్టర్ మారుతి కుమారి రిటైర్డ్ తెలుగు లెక్చరర్, సుమలతమ్మ రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ,తెలుగు భాషా మాధ్యమం చదివితే ఇతర భాషల యొక్క ఉపయోగాన్ని సులభంగా పొందగ లరని,పదవ తరగతి వరకు మాతృభాష మాధ్యమంగా ఉండాలని కోరారు. ఎల్ ఎల్ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ శతక పద్యాల యొక్క ఉపయోగాన్ని తెలుపుతూ ప్రతి విద్యార్థి తెలుగు భాషను మరువరాదన్నారు ఈ కార్యక్రమంలో జనార్ధన్ కే హేమలత కే లీలావతి లక్ష్మీ భార్గవి, పి ప్రసాద్, కే రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు.. ప్రత్యారోపణల మధ్య సర్వసభ్య సమావేశం

**-ఎంపీపీ, ఎంపీడీఓ వర్సెస్ వైస్ ఎంపీపీ లవాగ్వివాదం**
**-అధికారులను హేళన చేస్తే సహించేది లేదన్న టీడీపీ సభ్యులు**
**పోలీసుల రంగప్రవేశంతో సజావుగా సాగిన సమావేశం**




రాయదుర్గం, మేజర్ న్యూస్:ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య మండల సర్వసభ్య సమావేశం కొంతసేపు దద్దరిల్లింది. ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండన్న వర్సెస్ వైస్ ఎంపీపీ అరుణ కుమార్ లు వాగ్వివాదం.మధ్యలో టీడీపీ సర్పంచ్ లు జోక్యం చేసుకుని అధికారులను హేళన చేస్తే సహించ బోమంటూ వైస్ ఎంపీపీపై దండెత్తడంతో ఏమి జరగబోతోందో అనే మీమాంసలో సమావేశానికి హాజరైన వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కొంతసేపు ఆందోళనకు గురయ్యారు. అంతలోనే అర్బన్ సీఐ జయానాయక్ ఎంటర్ కావడం మైక్ తీసుకుని ఇది ప్రజా సమస్యలను చర్చించుకోవడానికి ఏర్పాటు చేసిన వేదిక వ్యక్తిగత ద్వేషాలు, వ్యక్తిగత పనులు ఉంటే ప్రత్యేకంగా చర్చించుకోవాలని, ఇక్కడ ప్రజా సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. దీంతో మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన శనివారం ఉదయం 11.30 గంటలకు మండలపరిషత్ సర్వసభ్యసమావేశం జరిగింది. ప్రోటోకాల్ ప్రకారం జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి, వైస్ ఎంపీపీ అరుణకుమార్, ఎంపీడీఓ కొండన్న, ఎంఆర్ నాగరాజు వేదికపై కూర్చున్నారు. సమావేశం ప్రారంభం కాగానే ఎంపీడీఓ కొండన్న పక్కనే కూర్చున్న వద్రహొన్నూరు ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీపీకి, ఎంపీడీఓ కు కమీషన్లు ఇచ్చిన వారికే ఆయా గ్రామాల్లో వర్కులు (పనులు) ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. సభా మర్యాదలు పాటించకుండా, అభివృద్ధి పనుల గురించి సభలో మాట్లాకుండా గందరగోళం సృష్టించడం సరికాదు. ఎంపీటీసీ నిధులు మాపరిధిలో ఉండవు. మీ ఎంపీపీ తో చర్చించి వర్కులు చేసుకోవాలి గాని నాపై ఆరోపణలు చేయడం తగదని ఎంపీడీ ఓ కొండన్న అన్నారు. నాపై వ్యక్తిగత కక్ష పెంచుకున్న వైస్ ఎంపీపీ గతంలో కూడా ఒకటిరెండు సార్లు నాతో గొడవలు పడ్డాడని, భౌతిక దాడికి కూడా యత్నించాడంటూ సభా ఉల్లంఘనకు పాల్పడుతున్నాడు ఇక సహంచేది లేదంటూ ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఒకే పార్టీకి చెందిన ఎంపీపీ విద్యావతి కూడా నీ ఆరోపణలు సరికాదని వైస్ ఎంపీపీతో వాగ్వివాదం చేశారు. వీరు ముగ్గురు వాగ్వివాదం చేస్తుండగా ఆవుల దట్ల, గ్రామదట్ల, జుంజురాంపల్లి సర్పంచ్ లు వన్నూరుస్వామి, రాజశేఖర్, వన్నూరు స్వామి లు అధికారులపై ఆరోపణలు చేస్తే సహించబోమంటూ వైస్ ఎంపీపీపై విరుచుకుపడ్డారు. మూడేళు మీ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా అప్పుడు మాట్లాడలేని వారు కూటమి ప్రభుత్వంలో మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. వాగ్వివాదాలు తారాస్థాయికి చేరుకుంటున్న సమయంలో పోలీసుల రంగప్రవేశంతో గొడవ సద్దుమణిగి, సమావేశం కొన సాగింది. వివిధ శాఖల అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జుంజురాంపల్లి సర్పంచ్ వన్నూరుస్వామి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదువులకు ఎక్కువ శాతం వెళ్లడం లేదని, అందుకు కారణం ఆర్థిక పరిస్థితులతో పాటు అవగాహన లేమి కూడా ఉందన్నారు. అలాంటి గ్రామీణ విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలైన గురుకుల, మోడల్ పాఠశాల, కేజీబీవీ, జ్యోతిబా పూలే తదితర పాఠశాలల్లో చేరే విధంగా ఆయా పాఠశాలల అధ్యాపకులు పేరెంట్స్ మీటింగ్ లు పెట్టి, అవగాహన కల్పిస్తే మరింత మంది ఉన్నత విద్యను చదివే అవకాశాలు ఉన్నాయన్నారు. కావున ఉపాధ్యాయులు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భవతులకు అన్నదానం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులకు ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. ఎస్ ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా గత మూడు సంవత్సరాల మూడు నెలల నుండి రొద్దం, గుట్టూరు, సోమందేపల్లి, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు మంత్రి సవితమ్మ పౌష్టికాహారం ఏర్పాటు చేస్తూ ఉందని డైరెక్టర్ తిరుమణి కిష్టప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ కురువ చెన్నకేశవులు, తెదేపా పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పైగేరి సిద్దన్న, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సంధా రాఘవ పరామర్శ

**రూ. 10,000ల తక్షణ ఆర్థిక సాయం అందజేత**
**బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** ధర్మవరం రూరల్ మండలం ఏలు కుంట్ల గ్రామానికి చెందిన దాసరి రాము ప్రమాదవశాత్తు చింతచెట్టు పైనుండి పడి మృతి చెందడం పట్ల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సంధా రాఘవ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం మృతుడి భార్య దాసరి ఓబులమ్మను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్న సంధా రాఘవ కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి, తన వంతు సహాయంగా రూ. 10,000 (పది వేల రూపాయలు) నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ “కష్టాల్లో ఉన్న కార్యకర్తలను, ప్రజలను ఆదుకోవడం మన బాధ్యత భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం గౌడ్,జింక పురుషోత్తం ,లక్ష్మీనారాయణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛరథం ప్రారంభించిన అధికారులు,టిడిపి నాయకులు

**చెత్తకు సరుకులతో పరిశుభ్రతకు కొత్త అడుగు**

**పుట్లూరు, మేజర్ న్యూస్:** శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఘనంగా ప్రారంభించారు.చెత్తకు సరుకులు అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్, ఇనుప వ్యర్థాలు, పాత పుస్తకాలు, అట్టపెట్టెలు, బాటిళ్లు, స్టీల్, అల్యూమినియం తదితర పునర్వినియోగ వ్యర్థాలను ప్రజలు అందజేసి, వాటి బదులుగా ఉపయోగకరమైన సరుకులు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.స్వచ్ఛరథం ద్వారా మండల వ్యాప్తంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి మరియు వివిధ శాఖల అధికారులు, శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, మండల కన్వీనర్ మారుతి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, చెరువు ఆయకట్టు ఛైర్మేన్ సత్యనారాయణ, క్లస్టర్ ఇంఛార్జ్ పరుశు రామ్ ,సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్,చలమయ్య యాదవ్ ,దాసరి గంగాధర్,బోయ నాగముని,మాజీ ఎంపీటీసీ మునెంద్ర,బోయ సురేష్,నారాయణ స్వామి, , రాజబాబు, చంద్రాయుడు, శంకర నారాయణ, రంగస్వామి, నవీన్, శీన,బోయ సుధాకర్, నరేష్ ,సురేష్ యాదవ్ , మహేష్,ఐటిడిపి ముని, డీలర్ మసూద్ వలి, జడేజా, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి కోర్టులో శిక్ష తప్పదు..

**- వైసీపీ నాయకుల వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.**



**మడకశిర, మేజర్ న్యూస్:**వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం పై నీచరాజకీయాలు చేస్తోందని, అసెంబ్లీలో ఎమ్మెల్సీలు వైసీపీ వర్గీయులు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్లకార్డులను చెప్పులు వేసుకుని పట్టుకొని నినాదాలు చేయడం దారుణమని శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలో ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వైసీపీ నాయకులు ప్రవర్తించారన్నారు. గతంలో ఏడుకొండలు లేవు. అన్నవాళ్లు ఎలా కొట్టుకుపోయారో గుర్తు పెట్టుకోవాలన్నారు., తర్వాత కల్తీ లడ్డు విషయానికి 11 సీట్లకు పరిమితమయ్యారని, ఇప్పుడు అదే విధంగా చెప్పులు వేసుకుని స్వామివారి ఫోటోలను పట్టుకొని ఇలా చేయడంతో భవిష్యత్తులో వైసీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆగ్రహానికి వైసీపీ పార్టీ భవిష్యత్తులో తప్పకుండా మూల్యం చెల్లించుకుంటుందని ఆయన తెలిపారు. ప్రకృతి కోర్టులో కచ్చితంగా వైసీపీ వాళ్లకు శిక్ష పడుతుందని, నీచ రాజకీయాలు వైసీపీ నాయకులు మానుకోవాలన్నారు. ,

# అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో "స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగింది. 2026 ఫిబ్రవరి నెల థీమ్ "జీరో లిట్టర్ గవర్నెన్స్" ను పురస్కరించుకొని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ్ శ్రీ మాట్లాడుతూ వ్యర్థ రహిత పాలనలో ఐదు సూత్రాల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ షారోన్ సోనియా మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వలన పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని





తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ టి మధు మాట్లాడుతూ వ్యర్థ రహితం కమ్యూనిటీ భాగస్వామ్యంతో సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం వైద్య విద్యార్థులు ఈ నెల థీమ్ గురించి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సరళ, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఉమా మహేశ్వర్ రావు, అనాటమీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పిడి నరసింహ, యుజీ, పీజీ విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం... సూపర్ వైజర్ కల్పన




**పుట్లూరు, మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలలోని సోదనపల్లి ఎస్సీ కాలనీ మినీ అంగన్వాడి సెంటర్ లో బాల్య వివాహాల వందరోజుల జాతీయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ కల్పన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా తల్లి,దండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని దీనికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు జరినామా విధించడం జరుగుతుందని తెలియజేశారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన అనంతరమే వివాహాలు చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు 1098 లేదా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరస్వతి మరియు జయలక్ష్మి,ధనలక్ష్మి,భారతి, అక్కమ్మ పెద్దక్క, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం.

### రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర.

**లేపాక్షి మేజర్ న్యూస్:** రహదారి నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను సులభంగా దూరం చేయవచ్చునని హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రలు వాహన చోదకులకు సూచించారు.



శనివారం చోళ సముద్రం టోల్ గేట్లో వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్లు లేని 30 మందికి అప్పటికప్పుడే హెల్మెట్లను కొనిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగితే ప్రాణాపాయ స్థితి నుండి బయటపడేందుకు హెల్మెట్లు చాలా ఉపయోగపడతాయన్నాడు. అతివేగంగా నడపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. వాహనాలను నడిపే సమయంలో మన ఇంటిని ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రమాదంలో ఒకరు చనిపోతే ఆ కుటుంబం అనాధ అవుతుంది అన్నారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు సంబంధించిన డిఎల్, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలకు మనస్థాపానికి గురై ఉరి వేసుకుని మహిళా మృతి చెందిన ఘటన రాయదుర్గం మండల పరిధిలో 74 ఉడేగోళం గ్రామంలో చోటు చేసుకుంది కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మధ్యానమ్మ 45 సం కు 26 సం క్రితం అదే గ్రామానికి చెందిన గంగాధర తో వివాహం జరిగింది గురువారం గ్రామంలో మధ్యనేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా డ్రామా కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో తన భర్త పాల్గొనకూడదని చెప్పడంతో తన భర్త తన మాట వినలేదని మనస్థాపానికి గురై ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు వారు తెలిపారు ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు .

## వైద్య విద్య లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి జస్వశ్రీ

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు డీకే రామాంజనేయులు కుమార్తె జస్వశ్రీ వైద్య విద్యలో గోల్డ్



మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చు అని, డాక్టర్ జస్వశ్రీ తెలియజేశారు. డాక్టర్ జస్వశ్రీ ని తల్లిదండ్రులు,గ్రామస్తులు అభినందిస్తూ రాబోయే కాలంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

## నూతన నీటి ట్యాంక్ ఏర్పాటు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైల్వేగేట్ సమీపంలో నీటిట్యాంక్ మరమ్మత్తులకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సమస్యను స్థానిక సర్పంచ్ పంచరతమ్మ దృష్టికి



తీసుకువెళ్లగా వెంటనే సర్పంచ్ స్పందిస్తూ కార్యదర్శి నరేష్ కుమార్ నేతృత్వంలో నూతన ట్యాంక్ ఏర్పాటు చేశారు. ఈవో ఆర్డీ బాబురావు ఏర్పాట్లు పరిశీలించారు. సమస్యను సకాలంలో పరిష్కరించి నూతన ట్యాంకును ఏర్పాటు చేసిన సర్పంచ్ పంచరత్నమ్మ, కార్యదర్శి నరేష్ కుమార్ కి నల్లగుట్ట గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని వారు తెలిపారు.

## శాంతిభద్రత పోస్టర్లను విడుదల చేసిన డీఎస్పీ

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ పోలీస్ స్టేషన్ ను పెనుగొండ డి ఎస్పి సందర్శించి శాంతి భద్రత గురించి విశ్లేషిస్తూ డ్రింక్ అండ్ డ్రైవ్ ,రోడ్డు భద్రత



హెల్మెట్ ద్వారా సురక్షిత ప్రయాణం, బాల్య వివాహం, డ్రగ్స్ వద్దు బ్రో ఒక్క క్షణపు తప్పుకు -జీవితాంతం జైలు ,విషయాల పై ఈ అవగాహన సదస్సులో డీఎస్పీ మడకశిర సిఐ గుడిబండ అగలి రోళ్ళ అమలాపురం మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు లు ఈ అవగాహన సదస్సులు పాల్గొని, డీఎస్పీ చేతులు మీదుగా శాంతి భద్రత పోస్టర్లను విడుదల చేశారు.

## స్వచ్ఛ రథంను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వచ్ఛ రథం ను ప్రారంభించారు.చెత్త నుండి సంపద సృష్టించడం.. ఇంట్లోని తడి పొడి వ్యర్థాలను వేర్వేరుగా ఈ రథం వారికి ఇస్తే.. వారు మీరిచ్చిన చెత్త కు అనుగుణంగా సరుకులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా గ్రామ పరిశుభ్రత తో పాటు.. ప్రజలకు కూడా ఈ సరుకుల పంపిణీ ఉపయుక్తంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్య క్రమంలో మండలం ఎంపీడీవో నసీమా, మండల సెక్రటరీ రమణప్ప నాయుడు, మండల అధికారులు, టీడీపీ నాయకులు తలుపుల మండల కన్వీనర్ మేడా శంకర్, కో కన్వీనర్ భార్గవ్ రెడ్డి, ముబారక్, మాజీ కో కన్వీనర్ రాజారెడ్డి, జనరల్ సెక్రటరీ లగిడి జయచంద్ర, బీసీ సెల్ అధ్యక్షుడు గంగ రాజు, మాజీ సర్పంచ్ రామ్మోహన్, తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వక్క తోటలో అంతర పంటగా కొత్తగా నవధాన్యాల పంట సాగులో ముందడుగు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం, రాళ్ళ పల్లి యూనిట్ ,రాళ్ళ పల్లి గ్రామంలో 2 ఎకరాల వక్క తోటలో పాలం లో ఋతువుల కంటే ముందు ఐదు ప్రధాన పంటలైన కంది సజ్జలు ఆముదాలు , అలసంద అనుమలు ,మరియు బయోడైవర్సిటీ విత్తనాల ఘన జీవామృతం తో రైతు నాగేంద్రప్ప పాలం లో వేయటం జరిగింది. అలాగే ఏడాది పొడవున నేలలో పలు రకాల పంటలను సాగు చేయడం ద్వారా భూసారం తగ్గిపోతున్నారు. అనంతరం జమ్మలబండ యూనిట్ కేకాతి గ్రామంలో రైతు లోకమ్మ ఒక్క తోటలో పిఎండిఎస్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం టి రమేష్ , యూనిట్ ఇంచార్జీ రఘు, జమ్మల బండ యూనిట్ ఇంచార్జీ హనుమంతురాయుడు , ఎల్3 ,రైతులు పాల్గొనటం జరిగింది.



## ఉపాధ్యాయుడు పామిడి ముంతాజ్‌కు కాంప్లెక్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మానం

**గాండ్లపెంట,మేజర్ న్యూస్ :** గాండ్లపెంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల సముదాయ సమావేశం ను హెచ్ ఎం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాండ్లపెంట ఎంఈఓ శ్రీనివాసులు, నంబులపూలకుంట ఎంఈఓ గోపాల్ నాయక్ హాజరయ్యారు.మాట్లాడుతూ ఈ సంవత్సరం లో వేసవి సెలవుల్లో పదవీ విరమణ చేయనున్న పామిడి



ముంతాజ్ సేవలకు గుర్తింపుగా ముందస్తు ఆత్మీయ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు ముంతాజ్ సేవలు కొనియాడారు. విద్యార్థులకు బోధించారని ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యా యులు, కటారుపల్లి కేజీబీవీ ఎస్ ఓ దుర్గ, లక్ష్మీ నారాయణ రెడ్డి , ముర్షాద్ అలీ, సూర్య శేఖర్ నాయుడు, శ్రీనివాసులు, తాహిర్ వలి, చిన్నపయ్య, హరిప్రసాద్ లక్ష్మీదేవి సుబహాన్, చంద్రశేఖర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ!!

## శాంతిభద్రతలపై కట్టుదిట్టమైన చర్యలకు జిల్లా ఎస్పీ ఆదేశాలు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆకస్మికంగా తనిఖీ చేశాడు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, మండల పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు..

తనిఖీ సమయంలో స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, లాకప్ గది పరిస్థితి, సిబ్బంది గదుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించాడు. అలాగే కేసుల నమోదు విధానం, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, రోజువారీ రికార్డుల నిర్వహణపై ఆరా తీశాడు. రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాలని, పనిలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు.మండల పరిధిలోని గ్రామాల వారీగా శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించిన ఎస్పీ, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించాడు. గ్రామాల్లో వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేయాలని సూచించాడు.రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన అతను, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తలరక్షణ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాడు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించాడు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, మోసపూరిత కాల్స్, ఆన్‌లైన్ మోసాల నుంచి జాగ్రత్తలు తీసుకునేలా ప్రచారం చేయాలని ఆదేశించాడు. బాల్య వివాహాల



నిర్మూలనకు గ్రామ పెద్దలు, మహిళా సంఘాలతో సమన్వయం పెంచాలని, మహిళలు మరియు బాలల రక్షణకు చట్టాల అమలుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాల విషయమై మాట్లాడుతూ, కోర్టు ఆదేశాల మేరకు డిస్పోజల్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఎస్పీ గుర్తు చేశాడు. పోలీస్ స్టేషన్ ప్రజలకు నమ్మకమైన కేంద్రంగా ఉండాలని, ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై గౌతమ్ పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఖైదీల ప్రవర్తనలో

# మార్పు రావాలి

-ఉచిత న్యాయం కోసం దరఖాస్తు చేసుకోండి.
-సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్.




**హిందూపురం మేజర్ న్యూస్:** – జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తనలో మార్పు రావాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటి నుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జైలులో భోజన సౌకర్యం, వైద్య సదుపాయాలు తదితర వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, చాలామంది క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు రావడం జరుగుతోందన్నారు. అయితే ఇక్కడి నుండి వెళ్ళిన తర్వాత కచ్చితంగా ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. ఆవేశం, కోపాలను తగ్గించుకుంటే నేరం చేసే అవకాశం ఉండదన్నారు. కారాగారాలకు రావడం వల్ల ఆర్థికంగా దెబ్బ తినడంతో పాటు ఆయా కుటుంబాలకు సమాజంలో గౌరవ మర్యాదలు ఉండమన్నారు. అదే విధంగా కుటుంబ సభ్యులు కూడా చులకనగా వ్యవహరిస్తారని తెలిపారు. ఇకపోతే ఆర్థికంగా వెనుకబాటుతనంగా ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని స్థితిలో ఉన్న రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గోపాలకృష్ణ, ఉపకారాగార అధికారి హనుమప్ప, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజా, పారా లీగల్ వాలంటీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకుంటున్న ప్రభుత్వం..



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** పుట్ట పర్తి నియో జవర్గా నికి చెందిన 243 మందికి రూ.2కోట్ల 44 లక్షల 16, 613 సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతపురం లోని పల్లె నివాసంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన 12 మందికి రూ. 6లక్షల 42వేల 682 లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజవర్గం లో సుమారు 243 మందికి 2కోట్ల 44 లక్షల 16,613 లను అందజేసినట్లు తెలిపారు. కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉన్నారని తెలిపారు. ఆపద సమయంలో రక్త సంబంధీకులు కూడా సహాయం చేయడానికి వెనకడుగు వేస్తారని అలాంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నేనున్నానంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కరిడికొండ గ్రామ శివారులోని 44జాతీయ రహదారి పై శనివారం రోడ్డు ప్రమాదంలో వీరభద్ర ఆచారి(47) అనే వ్యక్తి మృతి చెందారు. కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కు చెందిన వీరభద్ర ఆచారి పని నిమిత్తం గుత్తి కి వచ్చి కరిడికొండ గ్రామానికి వేళ్లని రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానికులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టు నిమిత్తం మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వంకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కేసులపై

# అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :**-స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో సబ్ డివిజనల్ ఎస్సీ,ఎస్ టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆర్డిఓ డిఎస్పి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేస్తూ ప్రతినెల సివిల్ రైట్స్ డేను అందరి అధికారుల సమక్షంలో జరపాలని తెలియజేస్తూ బాధితులకు సకాలంలో సత్వర న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ మూడు నెలల కాలంలో 8 అట్రాసిటీ కేసుల్లో నమోదయాన్ని తెలియజేశారు. కళ్యాణ్ దుర్గం ఎంపిపి మారుతమ్మ మాట్లాడుతూ ముద్దినాయన పల్లి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూలుకు నిధులు కేటాయించాలని. ఎస్సీ హాస్టల్లో పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించి సరైన వసతి సౌకర్యాలు కల్పించాలని కోరారు. డివిఎంసి సభ్యులు మోహన్ మాట్లాడుతూ మారంపల్లి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూలుకు 19 లక్షల రూపాయలు మౌలిక వసతుల సదుపాయాలు కోసం ప్రభుత్వం కేటాయించిందన్నారు . డివిఎంసి సభ్యులు



రామాంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ నిధులు సకాలంలో ఖర్చు చేయాలని ప్రతినెల జరిగే సివిల్ రైట్స్ నీకు సభ్యులకు సమాచారం అందించాలని తెలియజేశారు. జడ్పిటిసి గుద్దెల నాగరాజు మాట్లాడుతూ ఎస్ ఎస్ టి భూములకు సంబంధించి బాధితులకు సకాలంలో వారికి న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ కాలనీలో చట్టాలపై అవగాహన లేని గ్రామాలలో ఎక్కువ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాలు హెల్త్ కు సంబంధించిన విషయాలు గర్భిణీ స్త్రీలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు డిఎస్పి రవిబాబు డిఎల్డిఓ నాగేశ్వరరావు కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ. డివిఎంసి సభ్యులు రామాంజనేయులు మోహన్. ఎ ఎస్ డబ్ల్యూ ఓ రామ్మోహన్ ఎంపీడీవో ధనుంజయనాథ్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ కుమార్ డివిజన్లోని అందరు తహసీల్దార్లు, ఎంపీడీవోలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయ సమావేశం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పాలసముద్రంలో జరిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయ సమావేశం అనంతరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్, కాంప్లెక్స్ చైర్మన్ మరియు ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు ఆధ్వర్యంలో నీలం అశోక్ ను ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా శాలువా మరియు పూలమాలతో సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ నందు రాష్ట్ర విజేతగా నిలిచిన శ్రీ సత్యసాయి జిల్లా క్రికెట్ జట్టు సభ్యుడుగా ఉండటం, అందులోనూ అన్ని మ్యాచ్ ల నందు రాణించి క్రియాశీలమైన ఆటతీరును ప్రదర్శించడం మన మండల విద్యాశాఖకు గర్వకారణమని, మండల ఉపాధ్యాయులందరూ ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ ఈఏ మండల అధ్యక్షులు నాగేంద్ర, ఆర్థిక ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, గుర చైతన్య ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ఏపీటీఎఫ్ జిల్లా ఆడిటర్ సూర్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు స్వర్ణతేజ, తేజస్విని, మహిత, నాగలీల, రమణమ్మ, సునంద, సంప్రీతి బాయి, జయచంద్ర నాయక్, శ్రీరామ్ నాయక్, సత్యనారాయణ రెడ్డి, శివయ్య, వెంకటేష్, విజయ్ చంద్ర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చౌడి రెడ్డి, సిరాజ్, లక్ష్మీపతి రెడ్డి, మిథున్, శ్రీనివాసులు, వెంకట రెడ్డి, వెంకటరమణ, విఠల్ ప్రకాష్, మంజూర్ ఇలాహి, సీఆర్పీలు నారాయణప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పట్టణం శుభ్రతే లక్ష్యం..



**ప్రజల భాగస్వామ్యంతో కళ్యాణదుర్గం ముందంజ**

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్** :మున్సిపాలిటీ పరిధిలోని మూడవ శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది వాలంటీర్లు కలిసి విస్తృత శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నుంచి వార్డుల వారీగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రోడ్లపై పేర్కొన చెత్తను తొలగించారు డ్రైనేజీల్లో నిలువ నీరు మురికి నీరు తొలగించి ఫాగింగ్ చేపట్టారు. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీలు నిర్వహించి ప్లాస్టిక్ "నో "పర్యావరణానికి" ఎస్" అంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్ మాట్లాడుతూ ప్రతినెలా మోడల్స్ శనివారం స్వచ్ఛతకు అంకితం చేస్తూ ప్రజల్లో బాధ్యతాభవం పెంపొందించడం, లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంటి వద్ద చెత్త వేరువేరు చేయడం తడి పొడి చెత్తను నేరుగా చేసి ఇవ్వడం ద్వారా పట్టణంలో మరింత శుభ్రంగా మారుతుందని తెలిపారు. వాళ్ళు కాలేజీల్లో చెత్త కుండీల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వారికి హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాలు,యువజన సంఘాలు పాల్గొనడం విశేషం, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ స్థానికులు సహకరిస్తే స్వర్ణాంధ్ర లక్ష్యానికి స్వచ్ఛంద్రీ పునాది అని ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావిస్తే కళ్యాణదుర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ చైర్మన్ గౌతమి అభిప్రాయపడ్డారు. ఈ మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై ఎంపీడీవోకి వినతి

**- ఎం ఆర్ పి ఎస్ నాయకులు..**



**కూడేరు మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని కరట్లపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా త్రాగునీటి సమస్యతో ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తాగునీటి సమస్యను తీర్చాలని ఎంపీడీవో కుల్లాయి స్వామికి శనివారం సమస్యలపై నితిపత్రం అందజేసినట్లు నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి తగనైన వారిని పనులకు పిలుస్తున్నారని.ఉపాధి హామీ పథకంలో భారీగా అవకతవకలు అక్రమాలు జరుగుతున్నాయని, గ్రామస్థాయిలో ఎటువంటి సమాచారం లేకుండా వారి సొంత నిర్ణయాలతో పనులు నిర్ణయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు.కరుట్లపల్లి ఎస్సీ కాలనీ నందు . 25 సంవత్సరాలక్రితం వేసిన బోరు దాన్ని పైపులు లేకుండా భూస్థాపితం చేయడం జరిగిందిని దీనికి సంబంధించి పంచాయతీ సెక్రెటరీ హరికి పలుసార్లు అర్జీల ద్వారా తెలియజేసిన ఆయన స్పందించడం లేదని ఎంపీడీవో కుల్లాయి స్వామికి తెలియజేశారు. అలాగే ఎస్సీ కాలనీ యందు కరెంట్ ట్రాన్స్ఫర్ అమర్చాలని ప్రభుత్వం మంజూరు చేసిన . ఎక్కడకొ ఎత్తిచ్చి ఇక్కడ ఎస్సీ కాలనీ నందు నీటి సమస్య ఎక్కువ కావడం జరుగుతున్నది.ని ఎంపీడీ వో కుల్లాయి స్వామికి పలు సమస్య లపైవినతిపత్రం అంద జేశారు.ఈ కార్యక్రమం లోకూ దేరు మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు. జె విజయ్. ఉపాధ్యక్షులు ఎం రాము. మాజీ సర్పంచ్ రామాంజనేయులు. ఆర్డిటి టీచర్ రమణ. రాజు. లక్ష్మన్న పార్క్ రామాంజనేయులు పాల్గొన్నారు..

# ముస్లింలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో ప్రభుత్వం విఫలం

**- వైసీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ విషయంలో కూటమి నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల సభల్లో , ప్రజా గళం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, కేవలం కొన్నింటిని మాత్రమే మొక్కుబడిగా బడ్జెట్ కేటాయింపుల్లో ఇవ్వడం అన్నీ వాగ్దానాలను అమలు చేసేశామని ప్రగల్భాలు పలకడం ముస్లింలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు.

?రాష్ట్రంలో ఉన్న వేల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతామని చెప్పిన కూటమి నాయకులు, నేడు ఆ భూములను ప్రభుత్వమే ఏకపక్షంగా అన్యాక్రాంతానికి ప్రభుత్వమే ప్రయత్నించడం దుర్మార్గం.

రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో ఈద్గాలు, ఖబరస్థాన్‌లకు భూములు కేటాయిస్తామని 'ప్రజాగళం' మేనిఫెస్టోలో హామీ ఇచ్చి. ఇప్పుడు రాష్ట్రంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర ఖబరస్థాన్,అంజుమన్ భూములను అన్యాక్రాంతం చేయుటకు చూడటం ముస్లిం సమాజం గమనిస్తున్నది.

మరియు రాష్ట్రము నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికుడికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం విజయవాడ నుండి వెళ్లే వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని నిబంధనలు మార్చడం అన్యాయం. రాయలసీమ జిల్లాల నుండి వేల సంఖ్యలో యాత్రికులు తమకు దగ్గరగా ఉన్న హైదరాబాద్, బెంగళూరు ఎయిర్‌పోర్టుల నుండి వెళ్తుంటారు. వారందరికీ ఈ సాయాన్ని నిరాకరించడం ద్వారా ప్రభుత్వం హాజీలకు మొండిచేయి చూపింది.

ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని నమ్మబలికి, నేడు ఆ హామీని అటకెక్కించడం ముస్లిం సమాజం గమనిస్తూనే ఉంది.కూటమి ప్రభుత్వం తక్షణమే తన ద్వంద్వ వైఖరిని వీడాలని హబీబుల్లా డిమాండ్ చేశారు. 'ప్రజాగళం' మేనిఫెస్టోలో ఎన్నికల సభలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని, ముఖ్యంగా వక్ఫ్ బోర్డు భూములను, పవిత్ర ఖబరస్థాన్ ఆస్తులను తక్షణమే రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మార్చి 7 నుండి ఏప్రిల్ 14లోపు

# శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ - 2026 కార్యక్రమం పుట్టపర్తిలోని ఎస్ఆర్ఎఫ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కాపు రామచందర్ రెడ్డి విచ్చేసి మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, కో కన్వీనర్ కాశెట్టి రామ్మోహన్, భారతి, శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శులు అమర్ దేవేంద్ర, తలమర్ల హరికృష్ణ, బీజేపీ మైనారిటీ మరియు ఎస్టీ మోర్చాల ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల ప్రశిక్షణ కమిటీ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మండలాల వారిగా ప్రశిక్షణ కార్యక్రమాలు మార్చ్ 7 నుండి ఏప్రిల్ 14లోపు పూర్తి చేయాలని ఇందులో ప్రతి బిజెపి కార్యకర్త తప్పకుండా పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు మరియు మండల శక్తి కేంద్ర ప్రముఖులు పాల్గొన్నారు.

# వివిధ జాగ్రత్తలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్** :ఆరోగ్యం పట్ల ప్రజలు తప్పకుండా జాగ్రత్త వహించాలని డాక్టర్ వెంకటేష్ సూచించారు. గుంతకల్ పట్టణంలోనే స్థానిక రెండవ వార్డు నందు గల పకీరప్ప కాలనీ లో శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, పట్టణ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సూచనలతో సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు ముక్కన్నగారి గుణశేఖర్ అధ్యక్షత వహించగా దాదాపు 250 మందికి షుగర్, బిపి లాంటి పరీక్షలు చేసి ఉచితంగా దాదాపు 10 రోజులకు సరిపడా మందులను ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. దాదాపు గుంతకల్లు పట్టణంలోని ప్రతి వార్డు నందు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంవత్సరంలో రెండుసార్లు షుగర్, బిపి లాంటి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలను చేస్తున్న సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ వారిని గుణశేఖర్ ఘనంగా సన్మానించారు. నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ గుంతకల్లు ప్రజలకు సాయి కృష్ణ నర్సింగ్ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు ఇన్చార్జి ముక్కన్నగారి సాయి ప్రసాద్, శ్రీ కోదండరామస్వామి దేవస్థానం చైర్మన్ నాగేంద్రనాథ్, టిడిపి నాయకులు రామ్మోహన్, మహేష్, సావిత్రి, సరస్వతి, పట్టణ టిడిపి సీనియర్ నాయకులు దబ్బర నారాయణ, , కదిరప్ప, డాక్టర్ తేజ, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో

# అంతర్జాతీయ మాతృభాషా వేడుకలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ సి .సోమశేఖర్ రెడ్డి తెలుగు భాష ప్రత్యేకత గురించి వాటి విషయాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భాష అనగా తరతరాలుగా ఉమ్మడిగా జీవిస్తున్న మనుషుల పని, ఒకే భాష మాట్లాడే వారు గత కొన్ని వేల సంవత్సరాలుగా కలిసి జీవిస్తున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా నిర్వహించాలని 1999 నవంబర్ 17 వ తేదీన యునెస్కో ప్రకటించింది.2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమం ప్రారంభం చేశారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఈ మురళీధర్ మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న , పెద్ద భాషలన్నిటిని రక్షించుకోవాలని భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవాలని అలాంటి భాషలలో అనుసంధానం కావడం మాత్రమే మార్గం అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు జి. రాకేష్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ ఎ . అదెప్ప, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల సాహిత్యంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

# రాయదుర్గంలో బొగ్గుబట్టీల అక్రమ దందా

**పట్టించుకోని అటవీ శాఖ అధికారులు   బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆరోపణ**





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలం వేపరాల, కణేకల్లు మండలం రచ్చుమర్రి, గుమ్మగట్ట మండలం తాళ్లకెర గ్రామాల వద్ద విచ్చలవిడిగా బొగ్గుబట్టీలు పెట్టడంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, స్థానికులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు శ్వాస కోశ సంబంద రోగాల బారిన పడుతున్నారని, అయినా అటవీ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు శనివారం ఆరోపించారు. గోరంత అనుమతులు తీసుకుని కొండంత అక్రమ దందాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అధిక లోడుతో కలపను తరలించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు బొగ్గును అక్రమంగా తరలించి దోపిడీకి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. పనులు చేసే చోట్ల కూడా కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. బొగ్గుల బట్టీల నుంచి తయారవుతున్న నల్లబంగారం రాత్రికి రాత్రి పక్క రాష్ట్రాలకు తరలిపోతుందన్నారు. బొగ్గు బట్టీల వల్ల చిన్నారులు శ్వాస కోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు సంబంధిత అధికారులకు పిర్యాదులు చేసినా, పట్టించుకోక పోవడం గమనార్హం అన్నారు. కావున పోలీస్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు స్పందించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. బొగ్గు తయారీ, అక్రమ రవాణా పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. లేని పక్షంలో ఈ దందాపై బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళుతుందని తెలియజేశారు. అప్పటికీ స్పందించకపోతే బీఎస్పీ ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు.



## చలో విజయవాడను జయప్రదం చేయండి ఎస్టియు (శాఖ)

**పామిడి మేజర్ న్యూస్ :** పామిడి మండలంలో శనివారం పిఆర్సి కమిటీ ఏర్పాటు, మధ్యంతర భృతిని వెంటనే విడుదల చేయాలి ,పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలి సిపిఎస్ టంటనే రద్దు చేయాలి తదితర డిమాండ్ల సాధన కోసం దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 25వ తేదీన మేనిఫెస్టోలోని హామీల అమలుకై విజయవాడ లో జరుగు మహా ధర్నా ను జయప్రదం చేయాలని మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ఈరోజు పామిడి మండల శాఖ ఆధ్వర్యంలో ఎద్దులపల్లి ఉన్నత పాఠశాల నందు విడుదల చేయడమైనది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే సుధాకర్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి వై రామాంజనేయులు ఆగులూరుప్ప మండల నాయకులు వీరాంజనేయులు, చంద్ర, వాసు, శ్రీనివాసరాజు రోజు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడకు పిలుపునిచ్చిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం....

**లేపాక్షి మేజర్ న్యూస్:** 12 వ పిఆర్సి కమిటీ ఏర్పాటు పెండింగ్ (డి ఎ) ల తక్షణ మంజూరు సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు,పదవీ విరమణ అనంతరం మరుసటరోజే పెన్షన్ సౌలభ్యాలు అందించాలని మెమో నెంబర్ 57న అమలు చేయాలని..పేర్కొంటూ లేపాక్షిలో ఎస్ టి యు ఏపీ జిల్లా నాయకులు మరియు ఉపాధ్యాయలు డిమాండ్ చేశారు ఛలో విజయవాడ కార్యక్రమం లో పెద్ద పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్థిక కార్యదర్శి బి.జయకృష్ణ జిల్లా కౌన్సిలర్ ముద్దు కృష్ణ లేపాక్షి మండల ఎస్ టి యు ఏపీ నాయకులు హీదాయత్ విజయ్.నరసింహామూర్తి, నరేష్ మరియు లేపాక్షి మండలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి స్కూల్ టీచర్‌కు అంతిమ సంస్కారాలు నిర్వహించిన సాయి ట్రస్ట్





**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఉమానగర్ కు చెందినా బ్రాహ్మణా మహిళా మోక్ష గుండం విజయలక్ష్మి (61 సం.) అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి స్కూల్ టీచర్ గా పని చేస్తుంది. గత 6నెలలు గా అనారోగ్యంతో భాదపడుతూ ఈరోజు ఉదయం తెల్లవారు జామున మరణించింది. వివరాల్లోకి వెళ్ళితే అనంతపురం ఉమానగర్ కు చెందినా మోక్ష గుండం విజయలక్ష్మికి తల్లితండ్రులు ఎవ్వరు లేరు పైగా ముగ్గురు అక్కాచెల్లెలు ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం ముగ్గురు అక్క చెల్లలు చనిపోగా ఆమె ఒక్కతే వంటరిగా స్థానిక ఉమా నగర్ లో జీవిస్తున్నారు. ఈమెకు ఇంకా వివాహం జరగలేదు. ఈ దినం ఆమె చనిపోవడం జరిగింది. ఆమె అంతిమ సంస్కారాలకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో మహిళా శిశు సంక్షేమ శాఖ అభ్యర్థన మేరకు సాయి ట్రస్ట్ ముందకు వచ్చి స్థానిక 5వ రోడ్డు లోని హిందు దహన వాటిక లో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమం నిర్వహించుటకు హిందూ దహన వాటిక అద్యక్షులు అడ్వకేట్ రామ సుబ్రహ్మణ్యం ఉచితంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు అవకాశం కల్పించగా మురళి మరియు దేవరకొండ బాలాజీ శర్మ కొంత ఆర్థిక చేయగా బ్రాహ్మణ సంప్రదాయం లో శాస్త్రోక్తంగా అతిమ సంస్కారాలు నిర్వహించమని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలియచేసారు. ఈ కార్యక్రమం అంగన్వాడి టీచర్స్, సాయి ట్రస్ట్ బృందం, నాగేంద్ర, పురోహితులు బాలాజీ శర్మ,తదితరులు పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా రాకేశ్ వృద్ధాశ్రమంలోని ఎల్లమ్మ అనే వృద్ధురాలికి రెడ్డి పల్లిలోని చౌడేశ్వరి వృద్ధాశ్రమంలోని బుజ్జి అనే వృద్ధునికి, రాజీవ్ కాలనీ లోని నారాయణమ్మ అనే మహిళకు అంతిమ సంస్కారాలు నిర్వహించగా ఇప్పటి వరకు సాయి ట్రస్ట్ అధ్వర్యంలో 1824 మందికి అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు.

## సమస్యల సాధనకై ఛలో విజయవాడ విజయవంతం చేయండి..

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎన్నికల మేనిపిస్టోలో ఇచ్చిన హామీల సాధన కొరకు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు మూడు దశల పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 25 నిర్వహించనున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎంజిఎం ఉన్నత పాఠశాల సముదాయ సమావేశం విరామ సమయంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మునిసిపల్ అధ్యక్షుడు సమివుల్లా ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ వేతన సంవత్సర సంఘాన్ని నియమించాలి. వేతన సవరణ సంఘం పిఆర్సి రిపోర్టు వచ్చేవరకు 30% మధ్యంతర భృతి ఐ ఆర్ ఇవ్వాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిపిఎస్ గ్యారెంటీ పెన్షన్ జిపిఎస్ స్కీం లను రద్దుచేసి పాత పెన్షన్ ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలనీ పెండింగ్ లో ఉన్న నాలుగు విడుదల కరువుభాత్యాన్ని డి ఎ విడుదల చేయాలనీ పిఎఫ్ ఏపీజిఎల్ఐ సరెండర్ లీవ్ ఎస్ ఎల్ బకాయిలు వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వసీం, మునిసిపల్ ఉపాధ్యక్షుడు రాయల్ హరి ఉపాధ్యాయులు సూర్యనారాయణ, ఈశ్వర్, మహేష్ నాగమణి,వీణ,పద్మావతి అశ్వినీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని లు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నల్లచెరువు,మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అధికారులు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కన్వీనర్ రాజశేఖర్ బాబు తో పాటు పలువురు టిడిపి నాయకులు విచ్చేశారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి వీధికి పారిశుధ్య కార్మికులకు తడి చెత్త పొడి చెత్త లతోపాటు ఇతర చెత్తలను వేరు పరిచేందుకు అనుకూలంగా వాహ నాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీధి బాగుంటే గ్రామం బాగుంటుందని, గ్రామ అభివృద్ధి జరిగితే.. దేశ అభివృద్ధి జరుగుతుందని గొప్ప సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. పల్లె గ్రామాలే పరిశుభ్రతకు పట్టుకొమ్మలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తడి, పొడి, పలురకాల వ్యక్తపదార్థాలను చతత్వ సంపద కేంద్రానికి తరలించే అనుకూలతను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని. దీని ద్వారా వచ్చే ఆదాయం పంచాయతీ నిధులు కి జమ కావడం జరుగుతుందన్నారు. కన్వీనర్ రాజశేఖర్ బాబుతో కలిసి తహసీల్దార్ రవి నాయక్. ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి. ఎంఈఓ తిరుపాల్ నాయక్. చేతులు మీదుగా స్వచ్ఛ రథమును ప్రారం భించారు. గుజిరి లాంటి పదార్థాలను స్వచ్ఛత నిర్వహ కులకు అందించి నిత్యవసర సరుకుల సైతం పొందే కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా మైనా రిటీ నాయకులు యువోఆర్డి బాబురావు,బార్ బషీర్ అహ్మద్, మాజీ జడ్పీటిసి అబ్దుల్ ఖాదర్, సర్పంచ్ పంచర త్నమ్మ, మాజీ ఎంపీపీ మబూ సాబ్, తన కల్లు మార్కెట్ వైస్ చైర్మన్ నల్లబోతుల అశ్వర్థ నాయుడు, యువ నాయకులు సతీష్ చౌదరి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, జింక లక్ష్మీ నారాయణ, సచివాలయం సిబ్బంది కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి అన్నా... నీవైనా మా సమస్యలు పరిష్కరించమని చెప్పన్నా...

ఎన్టీఆర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన సహకార సంఘాల ఉద్యోగులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రైతులను వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి రక్షించడానికి, వ్యవసాయ పరపతిని పెంచే లక్ష్యంతో చట్టబద్ధంగా ఏర్పడిన వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. అయితే మా కష్టానికి తగిన ఫలితం లేక కుటుంబాలను పోషించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, మా సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 6 వరోజు కొనసాగుతోంది. అందులో భాగంగా రాయదుర్గం వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు శనివారం పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం రాష్ట్రంలో టీడీపీ ప్రాతినిధ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. మా న్యాయమైన కోర్కెలు తీర్చే విధంగా మీ ప్రభుత్వానికి నీవైనా తెలుపన్నా అని కోరుతూ వినతి పత్రం అందజేసి, వినూత్నంగా సమ్మె చేపట్టారు. మా డిమాండ్లతో పాటు రైతు షేర్ ధనం పై 6 శాతం వడ్డీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రమణారెడ్డి, డివిజన్ జాయింట్ సెక్రెటరీలు కుమార మంగళం, కేసీ ఆంజనేయులు, సీఓలు శ్రీనివాసులు, దాదా పీర్, బసవరాజు, కణేకల్లు సతీష్, హనుమంతు, కుళాయప్ప, హనుమంతరెడ్డి తో పాటు క్లర్కులు, అటెండర్లు పాల్గొన్నారు.





## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

పిలుపునిచ్చిన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన " ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పాత మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ 12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, ఎంబుక్, డైలీ వేజ్, క్లాప్ డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం, తదితర సంక్షేమ పథకాల అమలుకు జీఓ జారీ తదితర డిమాండ్లతో ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కావున పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## స్వచ్ఛరథం వాహనం ఘనంగా ప్రారంభం

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ లో శనివారం స్వచ్ఛతకు కొత్త ఊపునిచ్చే 'స్వచ్ఛ రథం' వాహనాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మండల విస్తీర్ణ అధికారి రామానాయక్, లు రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా చెత్తను సంపదగా మలచే వినూత్న కార్యక్రమమే స్వచ్ఛ రథమని పేర్కొన్నారు. ఇంటి వద్దే వ్యర్థాలను సేకరించి, వాటి బదులుగా ప్రజలకు ఉపయోగపడే వస్తువులు అందించడం ద్వారా పరిశుభ్రతతో పాటు ఆర్థిక ప్రయోజనం కూడా కలుగుతుందన్నారు. స్వచ్ఛతే సుపరిపాలనకు నిదర్శనమని, ప్రతి కుటుంబం ఈ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండల విస్తరణ అధికారి రామానాయక్ మాట్లాడుతూ స్వచ్ఛ రథం ద్వారా గ్రామా ల్లో పరిశుభ్రత వాతావరణం నెలకొల్పడమే కాకుండా, పొడి వ్యర్థాలను వేరు చేసి ఇవ్వడం ద్వారా ప్రజలకు తగిన విలువ లభిస్తుందని తెలిపారు. చెత్త నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఎంపీడీవో మురళి, శ్రీనివాసులు, పంచాయతీ కార్య దర్శి కృష్ణమూర్తి రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ రెడ్డి, మండల మహిళా అధ్యక్షు రాలు తోట సరోజ మ్మ, మాజీ సర్పంచ్ దేశాయి నంజమ్మ, దేశాయి ప్రభాకర్ రెడ్డి, మధుకర్ నాయుడు, మాజీ ఎంపిటిసి రెడ్డప్పరెడ్డి, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, నాగలక్ష్మి ఓబులేసు జియా వుల్లా , సచివాలయ సిబ్బంది అమర్నాథ్, శ్రీనివాసులు బేగ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు .



## క్షేత్రస్థాయిలో జనసేనను బలోపేతం చేస్తాం...

ఉద్యమ స్ఫూర్తితో జనసేన సభ్యత్వ నమోదు..

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో నిర్వహిస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన సభ్యత్వ నమోదు పెంపు, పార్టీ పటిష్టత, క్షేత్రస్థాయిలోకి ఏ విధంగా తీసుకెళ్లాలి.. జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ఎలా వివరించాలి తదితర కార్యాచరణను ఆయన పార్టీ శ్రేణులకు వివరించారు. అదేవిధంగా ఈసారి జనసేన పార్టీ సభ్యత్వ రుసుమును 400 కు కుదించడం జరిగిందని, క్రియాశీలక కార్యకర్తలు పార్టీ నాయకులు ప్రజల్లో విస్తృతంగా తిరిగి ప్రజలు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకొనే విధంగా కృషి చేయాలన్నారు. తద్వారా ప్రమాదవశాత్తు మృతి చెందితే 500000 బీమా, గాయపడితే ఆస్పత్రి ఖర్చులకు 50,000 పార్టీ ద్వారా అందుతుందన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల జనసేన అధ్యక్షులు నాయకులు పుట్టపర్తి క్రియాశీలక కార్యకర్తలు క్రియ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దామోదరం సంజీవయ్యను భవిష్యత్తు రాజకీయాలు ఆదర్శంగా తీసుకోవాలి.

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**మడకశిర, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శనివారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ, దళితుల ఆత్మగౌరవం దళితుల చైతన్యం, దళితుల రాజ్యాధికారానికి దామోదరం సంజీవయ్య మొదటి ప్రతీక అన్నారు. దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలో ఆంధ్రప్రదేశ్ కు తీసుకురావడం జరిగిందన్నారు. ఏఐసీసీగా ఉన్నత స్థాయికి ఎదిగిన మొట్టమొదటి వ్యక్తిగా దామోదరం సంజీవయ్య ను ఇవాళ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, రాష్ట్రంలోని దళితులందరూ గర్వించదగ్గ మహోన్నతమైనటువంటి ఒక వ్యక్తి దామోదరం సంజీవయ్య అని, భవిష్యత్తు తరాల రాజకీయాలు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఎమ్మెస్ రాజు తెలిపారు.



## మధ్యాహ్నేశ్వర స్వామి సేవలో వాల్మీకి సంఘం అధ్యక్షులు : బండి కిష్టప్ప

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మధ్యానేశ్వర స్వామికి భక్తులు సమర్పించు పానకాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన భక్తులు రాయదుర్గం మండలం 74 ఉడేగోళం లో వెలసిన మధ్యానేశ్వరస్వామికి వాల్మీకి సామాజికవర్గం సోదరులు పానకాలు సమర్పణ కార్యక్రమ నిర్వహించారు. ప్రతిఏటా నిర్వహించే ఈ కార్యక్రమంకు వారి ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన పానకాలు తరలింపు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆ సామాజికవర్గం సహోదరులు శివరాత్రి అనంతరం స్వామివారి ఉత్సవాలు సందర్భంగా స్వామివారికి పానకాలు సమర్పించడం పూర్వీకుల నుండి ఈ సాంప్రదాయం ఆనవాయితీగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఎద్దుల బండ్లను అలంకరించి స్వామివారికి సమర్పించే పానకాలను ఎద్దుల బండిలో ఎక్కించి మహిళలు కళాశాలు, డప్పులతో ఊరేగింపుగా కదులుతూ స్వామి వారి ఆలయంకు తరలారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న స్వామివారికి పానకాలు సమర్పణ కార్యక్రమం చేసి ఆ భగవంతుడు ఆశీస్సులు పొందడం భక్తుల ఉత్తమ మార్గానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. భక్తితోనే మానవులకు ముక్తి లభిస్తుందని ఎలాంటి కల్మషం లేని భక్తితో మానవులు ఆ భగవంతుని కృపకు పాత్రులు అయితే భగవంతుడు కర్మ ఫలాలను సిద్ధింప చేస్తారని ఈ విషయం అందరూ దృష్టిలో ఉంచుకొని దైవ భక్తుల భక్తితో కొనసాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, ఆ సేవా సమితి యువత నరేంద్ర, సాఫ్ట్వేర్ ఇంజనీర్ పవన్ కుమార్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ లోహిత్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శివన్న, శ్రీరాములు, నాగరాజు, చిన్నా, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల నిరవధిక సమ్మె

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపు మేరకు పట్టణం లో శనివారం సహకార సంఘ ఉద్యోగులు ధర్నా చేపట్టిన సమ్మెలో భాగంగా మా న్యాయమైన కోర్కెలు నేరవేర్చాలని స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి కళ్యాణదుర్గం బ్రాంచ్ సహకార సంఘాల సిబ్బంది వినతిపత్రం అందజేశారు. జి ఒ 36 వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న వేతన సవరణ చేయాలని, సహకార ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలు పెంచాలని, 2019 తర్వాత సహకార సంఘంలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలుపుతూ ఈ కార్యక్రమం లో డివిజనల్ సెక్రటరీ నారాయణస్వామి సంఘముల సీఈఓ లు మరియు సంఘముల ఉద్యోగులు పాల్గొన్నారు.



# నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**
**రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**
**36మందికి రూ.36.60లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ, ఏపీఓ, ఉపాధి హామీ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి ఆరా తీశారు. సీసీ రోడ్లు, డ్రైన్లు అలాగే ఉపాధి హామీ కింద సాగుతున్న పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎప్పటి వరకు గడువు ఉందన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. అప్పుడే మనం కొత్తగా నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టవచ్చున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో పలు పనులకు సంబంధించి నిధులు కావాలని కోరినట్టు చెప్పారు. త్వరలో అవి కూడా వచ్చే అవకాశం ఉందని.. ప్రస్తుతం జరుగుతున్న వాటిని వేగవంతం చేయాలన్నారు. అంతకముందు ఎంపీడీఓ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 36మందికి రూ36.60లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కష్టసమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది



ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 19నెలల్లో రూ. 8కోట్ల 75లక్షలు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ ద్వారా అందజేసినట్టు తెలిపారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ స్థాయిలో ఎప్పుడూ సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే స్పందిస్తున్నారని... నియోజకవర్గ ప్రజల తరుపున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

# విద్యార్థుల హక్కుల సాధన కోసం 27 న చలో విజయవాడ

## పీడీఎస్ యు పిలుపు

**హిందూపురం మేజర్ న్యూస్:** విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 27 న "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీడీఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావలి తెలిపారు. గురువారం స్థానిక పట్టణంలో ప్రభుత్వ కళాశాల గృహంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్‌లకు శాపంగా మారిన జీవో నంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 4,200 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్సు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర బడ్జెట్‌లలో విద్యా రంగానికి కనీసం 10% నుండి 30% వరకు నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయని, సర్టిఫికెట్లు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దాని మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 27న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని విద్యార్థులు, యువతను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు పట్టణ నాయకులు శశాంక్ ,భరత్, సుదర్శన్, పునీత్, అజయ్ కుమార్, నరేష్ ,సోము, రాజేష్ నాయక్, ఆదర్శ్ ,యోగేష్, కర్రే గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆనందపాల్యం గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమం

## చెత్త తొలగింపుతో ఆరోగ్యవంతమైన వాతావరణం లక్ష్యం

**పరిగి మేజర్ న్యూస్:** మోద పంచాయతీ పరిధిలోనిఆనందపాల్యం గ్రామంలో శనివారం ఉదయం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర ఆధ్వర్యంలో కార్మికుల సహాయంతో గ్రామంలో పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తెలిపారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్థులకు సూచించారు. గ్రామంలో వ్యాధులు రాకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలో రోడ్లు, కాలనీలు శుభ్రం చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పన్న కార్మికులు , గ్రామస్థులు పాల్గొన్నారు.



# వ్యాపార దుకాణలను గిరిజన యువతకు కేటాయించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోనీ మున్సిపల్ కార్పొరేషన్ , జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న వ్యాపార దుకాణాలను గిరిజనులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అందాల్సిన వాటా ప్రకారం ఖాళీగా ఉన్న షాపుల్లో గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం శ్రీనివాస్ రావు కు గిరిజన సంఘాల నాయకులు గర్మ మల్లికార్జున నాయక్, శివ శంకర్ నాయక్, జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ నాయకులు నేరమెట్ల ఎల్లన్న , అప్ప కమిటీ నాయకులు బంగి ఓబులపతి లు



శనివారం వినతిపత్రం అందజేశారు. గిరిజనులకు కేటాయించేందుకు మున్సిపల్ అధికారులు సిద్ధంగా ఉన్నారని, ప్రతి ఒక్క నిరు నిరుద్యోగ యువతీ యువకులు అనంతపురం మున్సిపల్ కమిషనర్ కు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా త్వరలో పెద్ద ఎత్తున గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కమీషనర్ని కలిసి నిజమైన గిరిజనులకు న్యాయం చేయాలని ఉద్యోగస్తులకు వారి కుటుంబ సభ్యులకు షాపులు కేటాయించకూడదని చాలామంది అమాయక నిరుద్యోగులను అసరా చేసుకొని కొంతమంది ఉద్యోగ సంఘాల నాయకులు గిరిజనులను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని జయప్రదం చేయండి

## మధుసూదన్ రెడ్డి పిలుపు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** తొలి స్వాతంత్ర సమరయోధుడు రాయలసీమ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అభిమాన సంఘం నాయకులు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న ఉయ్యాలవాడా నరసింహారెడ్డి విగ్రహం వద్ద పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని కుల మతాలకు అతీతంగా భారతదేశ ముద్దుబిడ్డలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశ స్వాతంత్రంలో కీలక పాత్ర పోషించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో గొప్ప యుద్ధ వీరుడిగా తన ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు.

# బాల్యవివాహాలు, లింగ నిర్ధారణ నేరపూరితం

**– గర్భం లోనే వివక్ష, అమ్మాయికి ఎందుకు శిక్ష**

**– వాళ్లేని దోచుకునే పెళ్లి పీటలు, సమాజం మేల్కొనాలి**

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** రెవెన్యూ డివిజనల్ పరిపాలనా అధికారి వసంత బాబు అధ్యక్షతన స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ పరిపాలనా అధికారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై గ్రామస్థాయి ఆర్గనైజేషన్లు గ్రామస్థాయి సమైక్య గ్రూపుల నందు క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య, అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు ద్వారా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్లు నిర్వహిస్తున్న డాక్టర్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపిఎన్డిటి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమ కన్వీనర్ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ హై స్కూల్స్ మరియు కేజీబీవీలు ప్రైవేటు మరియు గవర్నమెంట్ విద్యాసంస్థలలో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ పిసిపిఎన్డిటి సెక్స్ సెలక్షన్ నేరమని, ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేశారు. గర్భస్రావం కు అవసరమైన మాత్రలు వైద్యుడు సిఫార్సు లేకుండా మందుల షాపుల యజమానులు అమ్మడం నేరమన్నారు. దీనిపై డ్రగ్ ఇన్స్పెక్టర్ అన్ని మందుల దుకాణాలు పరిశీలించి వారికి వచ్చిన స్టాకు అమ్మిన గర్భ స్రావ మందుల వివరాలు సమర్పించాలని తెలిపారు . ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ ప్రసన్నభారతి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దున ఉన్న గ్రామాల్లో లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని , స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసి భ్రూణ హత్యలు చేస్తున్నట్లు సమాచారం వస్తే సంబంధిత అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. డివిజనల్ పరిధిలోని తహసిల్దార్ లు, ఎంపీడీవోలు బాల్య వివాహాలు, లింగనిర్ధారణ నేరం అనే అంశం మీద తమ సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో ఉన్న వివిధ



అనుబంధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియజేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసన్న భారతి , ఆర్డీడీ డాక్టర్ లు డాక్టర్ అశోక్, డాక్టర్ శ్వేత , పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సీఐ హరినాథ్ , స్వచ్ఛంద సేవకులు లయన్ తిమ్మారెడ్డి టీచర్ , లయన్స్ క్లబ్ మెంబర్ మల్లికార్జున స్వామి, హెల్త్ అసిస్టెంట్ లు జాన్ సన్ , గంగరాజు డీఈవో తిప్పేస్వామి పాల్గొన్నారు.



# నామొగుడు(మాడా) తేడా

**మరో లైన్ మెన్ తో విచిత్ర రాసలీలలు  మేకప్ వేసుకొని శృంగార లీలలు  లైన్ మెన్ దాశరథి సతీమణి**
**అది నేను కళ్ళారా చూశానని చంపడానికి ప్రయత్నిస్తున్నారు  ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి**

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నా మొగుడు తేడా విద్యుత్తు శాఖలో లైన్ మెన్ గా పనిచేస్తున్నాడు.. మరో మగ లైన్ మెన్ తో విచిత్ర రాసలీలలు నిర్వహించుకుంటూ శృంగార లీలలు కొనసాగిస్తున్నారు. వారి రాసలీలలు కళ్ళారా చూశానని ఆవిషయం ఎక్కడ బయట పెడతానోనని పగబట్టి ఆ ఇద్దరూ నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నారు... తనకు ప్రాణ రక్షణ కల్పించాలని దాశరథి సతీమణి తులసి వేడుకుంటుండడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. శనివారం సాయంత్రం దాశరథి సతీమణి విలేకరుల సమావేశంలో సంచలన విషయాలు బయట పెట్టారు. తనకు 13 సంవత్సరాల క్రితం రామనగర్ కు చెందిన కరెంటు ఆఫీస్ లో లైన్మెన్ గా ఉద్యోగం చేస్తున్న దాశరథికి ఇచ్చి నా తల్లిదండ్రులు పెళ్లి చేశారన్నారు. పెళ్లి అయినప్పటి నుంచి దాశరథి ప్రవర్తనలో తేడా కనిపించేది అని తెలిపారు. కాని నేను అంతగా పట్టించుకోలేదు అని, పెళ్లి అయినప్పటి నుంచి ఐదేళ్లు నాకు అనుమానం రాకుండా ప్రవర్తించేవాడు అని తెలిపారు. అదనపు కట్నం కోసం వేధించడంతో మా తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ డబ్బులు ఇచ్చారు అని తెలిపారు.

**పుట్టింటి పరువు పోతుందని..**

నా భర్త, నేను పుట్టింటికి వెళదామంటే పెళ్లి కావాల్సిన చెల్లెలు ఉన్నారు అని. వారి మొఖం చూసి ఈ నరకం భరిస్తూ వచ్చాను అని కన్నీటి పర్యంతం అయింది. మూడేళ్ల క్రితం ఒకరోజు నా భర్త బయటకు వెళ్లి వస్తానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు అని. నేను కిచెన్ లో వంట చేస్తుంటే మన్సూర్ వచ్చి నాపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు అని తెలిపింది.. నేను గట్టిగా కేకలు వేస్తూ అరవడంతో నీ భర్త దాశరథి నన్ను పంపించాడని మన్సూర్ నాతో చెప్పాడు. జరిగిందన్నారు. ఈ విషయాన్ని మా అమ్మ, నాన్నలకు ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పి మా పుట్టింటికి వెళ్లిపోవడం జరిగిందన్నారు.

**ప్రవర్తనలో మార్పు:** తన భర్త ప్రవర్తనలో రోజురోజుకు మార్పులు వచ్చాయి అని తెలిపింది. రాత్రిపూట నేను నిద్రపోయిన తర్వాత బీరువాలోని నా బంగారు నగలు నా భర్త దాశరథి మెడలో వేసుకుని, చీర కట్టుకుని, అద్దం ముందు కూర్చుని ఒక ఆడదాని లాగా సంబరపడిపోయేవాడు అని తెలిపారు. కాళ్లు, చేతుల గోళ్లకు నెయిల్ పాలిష్ వేసుకుంటూ మురిసిపోయేవాడు అని తెలిపారు. ఇదంతా నాకు తెలియకుండా జాగ్రత్త పడేవాడు అని. నా భర్త దాశరథికి కరెంట్ ఆఫీస్ లో లైన్మెన్ గా పనిచేసే మన్సూర్ అనే వ్యక్తితో సన్నిహితంగా ఉన్నాడని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా, ఏమి చేసినా, ఏమి తిన్నా ఇద్దరూ కలిసే చేస్తారు. కొన్నిసార్లు నేను నిద్రపోయినట్లు నటించి నా భర్త దాశరథి నగలు వేసుకుని మేకప్ చేసుకుంటుంటే గమనించాను అని, ఇంటిలోని మరో గదిలోకి తన స్నేహితుడు మన్సూర్ను పిలిపించుకుని ఒకే గదిలో ఇద్దరు బట్టలు తీసేసి పడుకున్నారు అని తెలిపారు. విషయం నాకు తెలిసి పోయాక నన్ను ఎలాగైనా తన స్నేహితుడి వద్ద పడుకోబెట్టి నా జీవితాన్ని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నాడు అని తెలిపారు.



**ప్రాణహాని:** నా భర్త దాశరథి, అతని స్నేహితుడు మన్సూర్లు నన్ను చంపాలని చూస్తున్నారు అని,నేను నా భర్త నుంచి భరణం కావాలని కోర్టుకు వెళ్ళగా,కాని నా భర్త, అతని స్నేహితుడు మన్సూర్ లు ఇద్దరి రాసలీలలు బయట పెడితే సమాజంలో వారి పరువు పోతుందని భావించి నన్ను చంపాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు నేను, మా నాన్న ఎక్కడికి వెళితే అక్కడికి వస్తూ ఫోటోలు, వీడియోలు తీస్తూ నన్ను చంపేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు ఫిర్యాదు చేయగా ఎస్పీ ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు పంపించారు అని తెలిపారు. టూ టౌన్ సీఐ రెడ్డెప్ప నా భర్తను అతని స్నేహితుడిని తీవ్రంగా మందలించినా కూడా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని తెలిపారు. అయినా కూడా నా భర్త, అతని స్నేహితుడు మన్సూర్లు ఇద్దరూ నా వెంట పడుతూ నన్ను చంపేందుకు కుట్ర పన్నుతున్నారు అని తెలిపారు. నాకు నా భర్త, అతని స్నేహితుడి నుంచి ప్రాణహాని ఉంది అని,నన్ను రక్షించాలని వారు కన్నీటి పర్యంతంతో వేడుకున్నారు. నన్ను ఎప్పుడైనా ఏమైనా చేసేందుకు సిద్ధమైన నా భర్త, అతని స్నేహితుడు మన్సూర్ల భాగోతం సమాజానికి తెలపాలని, నాలా ఇంక ఏ ఆడపిల్ల మోసపోకూడదని , అతని స్నేహితుడు మన్సూర్ల భాగోతం బయట పెడుతున్నాను అని తెలిపారు. ఈ వీడియో బయటకు వచ్చిన తర్వాత నన్ను చంపేందుకు ఇంకా ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కావున దయచేసి పోలీసులు నాకు రక్షణతో పాటు భద్రత కల్పించాలని వారు వేడుకున్నారు.

## బసవన్నపల్లి పీహెచ్‌సీ కి ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ ఆధునిక సదుపాయాలు

**హిందూపురం మేజర్ న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో, పాన్ ఇండియా సి ఎస్ ఆర్ కార్యక్రమం లో భాగంగా హిందూపురం మండలం కిరికిర గ్రామపంచాయతీ బసవన్నపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆధునిక వైద్య పరికరాలు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమం అవేర్ గ్రూప్ సహకారంతో నిర్వహించబడింది.ఆధునికీకరణలో భాగంగా ఆటోక్లేవ్ యంత్రం, లేబర్ రూమ్ టేబుల్, డెస్క్‌టాప్ కంప్యూటర్, ప్రింటర్, యూపీఎస్, ఓటీ స్పాట్ లైట్, రిఫ్రిజిరేటర్, ఓపీడీ పేషెంట్ ఎగ్జామినేషన్ టేబుల్, బేబీ వార్మర్, ఐరన్ ర్యాక్, మెడిసిన్ ట్రాలీ, ఆర్.ఓ వాటర్ ప్యూరిఫయర్, స్ట్రెచర్ వంటి కీలక పరికరాలు అందించబడ్డాయి.ఈ పరికరాల ద్వారా అత్యవసర చికిత్సలు, ప్రసూతి సేవలు, శిశు సంరక్షణ మరియు సాధారణ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించగలమని వైద్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు సమీపంలోనే అందుబాటులోకి రావడం విశేషమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తూముకుంట చెక్‌పోస్ట్ సమీపంలోని ఎస్‌బీఐ శాఖ బ్రాంచ్ మేనేజర్ ఏ. ఆనంద్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. ఎస్. జయంత నాయక్, డా. ఎస్. షిఫా సుల్తానా, పీహెచ్‌సీ సిబ్బంది, అవేర్ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ఎస్. జయంత నాయక్ మాట్లాడుతూ, ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ మరియు అవేర్ గ్రూప్ సహకారంతో పీహెచ్‌సీ సేవలు మరింత మెరుగుపడి, గ్రామీణ ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించడంలో ఇది కీలకంగా మారుతుందని తెలిపారు. స్థానికులు ఎస్‌బీఐ అమరావతి సర్కిల్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.




## బాల్య వివాహాలపై అవగాహన

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వివిఎమ్‌ఎమ్ కార్యాలయంలో నిర్వహించిన సామర్థ్య వృద్ధి సమావేశంలో గ్రామాల వారీగా సమస్యలు, చదువు మానేసిన విద్యార్థుల పునఃచేరిక, బాల్య వివాహాలను గుర్తించి అరికట్టే విధానాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. బాలల సంక్షేమ కమిటీ పాత్ర, బాలల సంరక్షణ సేవల ప్రాధాన్యతపై వివరించారు. అనంతరం వడ్డిచెన్నంపల్లి గ్రామంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి బాల్య వివాహాల దుష్పరిణామాలు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పెన్షన్ సమస్యతో వచ్చిన మహిళ పత్రాలు స్వీకరించారు. మొత్తం 34 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డా. కీర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్, విజయ, సునీత, సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం.

### కళాకారులు, కవులకు ఘన సన్మానం

**కుందుర్పి(మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన కుందుర్తిలో శ్రీరాధాస్వామి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం గురించి విద్యార్థులతో పాటు అనేకమంది యువకులు తెలియజేశారు.ప్రముఖ అవధాని,కవి గురువేపల్లి నరసింహులతో పాటు సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, విలువలబడి స్థాపకర్త, గాయకుడు లెనిన్ బాబులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అమ్మ ప్రేమ అన్నా, మాతృభాష అన్న వాటికున్న ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.ఈకార్యక్ర మంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రఘువీరా,పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలుసుశీలరాజు,రంగనాయకులు,దిలీప్ కుమార్, హనుమంతరాయుడు, యామిని,ఉమాదేవి తేజస్విని,హరిత,ప్రతిభ మౌనిక,వీరాదేవి,కేరళ ఉపాధ్యా యులు శేనిడయల్, ప్రణీత డయల్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## ముద్దులాపురం సహకార సొసైటీ బ్యాంక్ చైర్మన్ జెన్నే నారాయణస్వామి..

**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ముద్దలాపురం సహకార సొసైటీ బ్యాంక్ సంఘం, చైర్మనుగా జై నారాయణస్వామి, ఎన్నిక చేయడం పట్ల దళిత సంఘాల నాయకులు, మంత్రి పయ్యావుల కేశవ కు, పయ్యావుల శ్రీనివాసులకు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ముద్దలాపురం సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్,గా దళితునికి చైర్మన్ పదవిని ఇవ్వడంపై చరిత్రలో ఇది ఒక్క పయ్యావుల బ్రదర్స్ కి సాధ్యమైతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూడేరు మండల సహకార సొసైటీ సంఘం చైర్మన్ గా ఎన్నికైన జయప్రకాష్ గౌడ్కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు, బి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, రాజు, లక్ష్మన్న, కలగళ్ల ముత్యాలు, ఎం ఆర్ పి ఎస్ మండల కమిటీ నాయకులు మండల అధ్యక్షుడు విజయ్, ఉపాధ్యక్షుడు కమ్మూరు రాము, మాల మహానాడు మండల నాయకుడు పార్కు రామాంజనేయులు, పరమేష్, మాదిగ నాగరాజు, తదితరులు పయ్యావుల సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..



## స్వచ్ఛరథం ప్రారంభించిన అధికారులు,టిడిపి నాయకులు

### చెత్తకు సరుకులతో పరిశుభ్రతకు కొత్త అడుగు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఘనంగా ప్రారంభించారు.చెత్తకు సరుకులు అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్, ఇనుప వ్యర్థాలు, పాత పుస్తకాలు, అట్టపెట్టెలు, బాటిళ్లు, స్టీల్, అల్యూమినియం తదితర పునర్వినియోగ వ్యర్థాలను ప్రజలు అందజేసి, వాటి బదులుగా ఉపయోగకరమైన సరుకులు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.స్వచ్ఛరథం ద్వారా మండల వ్యాప్తంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాలు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేందుకు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే శ్రావణి శ్రీ సహకారంతో మండలాన్ని ఆదర్శవంతమైన స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలనే ఆకాంక్షను నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి మరియు వివిధ శాఖల అధికారులు, శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, మండల కన్వీనర్ మారుతి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, చెరువు ఆయకట్టు ఛైర్మేన్ సత్యనారాయణ, క్లస్టర్ ఇంఛార్జ్ పరుశురామ్ ,సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్,చలమయ్య యాదవ్ ,దాసరి గంగాధర్,బోయ నాగముని,మాజీ ఎంపీటీసీ మునెంద్ర,బోయ సురేష్,నారాయణ స్వామి, , రాజబాబు, చంద్రాయుడు, శంకర నారాయణ, రంగస్వామి, నవీన్, శీన,బోయ సుధాకర్, నరేష్ ,సురేష్ యాదవ్ , మహేష్,ఐటిడిపి ముని, డీలర్ మసూద్ వలి, జడేజా, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 27 నుంచి మార్చి 13వ తేదీ వరకు పక్షం రోజులపాటు జరగనున్నాయి. శనివారం రాత్రి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వామి వారిబ్రహ్మోత్సవాలకు సంబందించిన ఆహ్వాన గోడపత్రికలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి. నరసింహాచార్యులు, ఎ.వి. పార్థసారథి ఆచార్యులు ఆవిష్కరింప చేశారు. పక్షం రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, స్వామి వారి భక్తులకు ఉత్సవాలకు సంబందించిన తేదీలోను ఈ గోడపత్రికల ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** మాంటిస్సోరి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ..అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుక అస్తిత్వానికి ఆయు పట్టు మన మాతృభాష భాష కేవలం భావవ్యక్తీకరణ సాధన మాత్రమే కాదు అది ఒక జాతి సంస్కృతికి చరిత్రకు మరియు ఆత్మగౌరవానికి ప్రతిరూపం అని తెలిపారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 21న జరుపుకునే దినోత్సవం మన మూలాలను గుర్తు చేసే ఒక గొప్ప సందర్భం అని పేర్కొన్నారు. మాతృభాషతో మేధావికాసం కలుగునని, ప్రాథమిక విద్య మాతృ భాషలో సాగినప్పుడే పిల్లలు విషయాన్ని త్వరగా ఆలోచన శక్తి సృజనాత్మకత పెరుగుతుందని ఆంగ్లన్నీ ఒక భాషగా ఆహ్వానిధమని కానీ తెలుగును మృత భాషగా మార్చవద్దనీ అన్నారు. తెలుగు మన ప్రాణం. తెలుగు మన గౌరవం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ బండారు అనిల్ కుమార్, తాడూరు వంశీ కృష్ణ తెలుగు పండితులు రమేష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సహాయం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి చేతులమీదుగా పేద కుటుంబానికి ట్రస్ట్ సభ్యుల సహకారంతో నిత్యవసర సరుకులు సహాయం అందించారు. బళ్లారి ప్రాంతానికి చెందిన శర్మస్ వలి భార్య యాస్మిన్ దంపతులు అనంతపురంలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండు నెలలుగా చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయ్యారు. వీరికి 8 నెలల చిన్నారి ఉంది. కూలీ పనులు కూడా చేసుకోలేని పరిస్థితిలో ఈ కుటుంబం ఉంది. శర్మస్ వలికి కుడికాలు లేదు, అనారోగ్యం కారణంగా ఎడమ కాలుక ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీరి పరిస్థితిని గమనించి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శనివారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో 34 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్టు అలాగే వెయ్యి రూపాయల నగదును నిర్మలమురళి అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె దగ్గుపాటి అశ్రితకు యూత్ ఐకాన్ అవార్డ్

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకున్న అశ్రిత
విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం
పీ-4 కార్యక్రమంలో భాగంగా 25కుటుంబాలను దత్తత తీసుకున్న అశ్రిత
ఈ అవార్డు తనపై బాధ్యత పెంచిందన్న దగ్గుపాటి అశ్రిత

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రితకు యూత్ ఐకాన్ యువశ్రీ అవార్డ్ లభించింది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ జానపద అకాడమీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, ప్రపంచ కవల సదస్సు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ చైర్మన్ పొడపాటి తేజస్విని, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీ సాంస్కృతి అకాడమీ చైర్మన్ విల్సన్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత నర్సింశెట్టి ఉమామహేశ్వరరావు, ప్రసిద్ధ కవులు పాల్గొన్నారు. ఇదే వేదికగా తివర్ణ ఫౌండేష్ వారు పలు రంగాల్లో రాణిస్తున్న వారికి, ప్రజా సేవ చేస్తున్న వారికి అవార్డుల ప్రదానం చేశారు. ఇందులో భాగంగా దగ్గుపాటి అశ్రితకు యూత్ ఐకాన్ తో అవార్డ్ తో పాటు యువశ్రీ పురస్కారం దక్కింది.



వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. చిన్న వయసులోనే తన చదువులకు కొనసాగిస్తూ సామాజిక బాధ్యతగా సమాజ సేవకు కృషి చేస్తున్న దగ్గుపాటి అశ్రితకు ఈ పురస్కారం దక్కిందన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఆమె అనంతపురం నగరంలో మొట్టమొదటగా స్పందించి దగ్గుపాటి ఫౌండేష్ ఆధ్వర్యంలో 25కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఆయా కుటుంబాల స్థితిగతులు మార్చేలా అధికారులతో కలిసి ప్రణాళిక చేస్తున్నారు. దీంతో పాటు ప్లాస్టిక్ నిర్మూలనలో కూడా తన వంతు పాత్ర పోషిస్తున్నారు. అంతే కాకుండా దగ్గుపాటి ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అశ్రిత నేటి యువతకు స్ఫూర్తిగా ఉంటారని త్రివర్ణ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుపాటి అశ్రిత మాట్లాడుతూ.. సమాజం కోసం తమ వంతుగా ఏదో ఒకటి చేయాలన్న ఉద్దేశ్యంతో దగ్గుపాటి ఫౌండేషన్ ని స్థాపించామన్నారు. తన తండ్రి దగ్గుపాటి ప్రసాద్ సహకారంతో ఇప్పటికే కొన్ని సేవా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని.. ఇది తనపై బాధ్యతను మరింత పెంచిందని దగ్గుపాటి అశ్రిత తెలిపారు.

## జర్నలిస్టుల గ్రంథాలయానికి పాత పుస్తకాలు ఇవ్వండి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు సంఘ కార్యాలయానికి ఇళ్లల్లో చదవకుండా మూలన ఉంచేసిన పాత పుస్తకాలను వితరణగా ఇవ్వాలని ఆ సంఘ నియోజవర్గ అధ్యక్షుడు జీఎం రఫీ శనివారం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనర్గళ భావ వ్యక్తీకరణ అవకాశాన్ని ఇచ్చేది మాతృ భాష అని పేర్కొన్నారు. భావ దారిద్ర్యాన్ని పోగొట్టేది మాతృభాష అని తల్లిదండ్రుల వద్ద, బాల్యంలో మొదటగా నేర్చుకునే భాషలన్నీ మాతృభాషలేనన్నారు. ఏపీయూడబ్ల్యూజే లైబ్రెరీకి ర్యాకులను వితరణగా ఇచ్చిన ఆర్యవైశ్య సంఘ నాయకుడు గుంతా రమేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టు గ్రంథాలయానికి పట్టణ ప్రజలు తమ వద్ద ఉన్న వినియోగంలో లేని పాత పుస్తకాలను ఇవ్వాలని కోరారు. 9985411158 లేదా 7013083433 నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విభాగ ప్రధాన కార్యదర్శి బీ వెంకట్ రాముడు, ఉపాధ్యక్షుడు కె.రమేష్ బాబు, నాయకులు శశిధర్, చంద్రశేఖర్, హరి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.



## జిజిహెచ్ ఏవోని మర్యాదపూర్వకంగా కలిసిన నాలుగవ తరగతి ఉద్యోగులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అడ్మినిస్టేట్ ఆఫీసర్ గా వచ్చిన కె. రమణ ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి తోట. చెన్నప్ప ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి యం. పెద్దరెడ్డప్ప జిల్లా సహ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, నగర శాఖ కార్యదర్శి వై. సాయి, నగర శాఖ ఉపా అధ్యక్షులు ఎల్. కిరణ్ నగర శాఖ సంయుక్త కార్యదర్శి యం. మదార్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ టి యు సమర శంఖం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మేనిఫెస్టోలో పలు హామీలు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నిరాశే ఎదురవుతున్నది. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఉన్న ఈ ఆందోళనలను, అసంతృప్తిని తెలియజేయుట కొరకు సమస్యల సాధనకై ఎస్ టి యు దశల వారి పోరాటంలో భాగంగా ఈనెల 25న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద సమర శంఖం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు ఎన్. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు మెరుగైన పి. ఆర్.సి. ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పి.ఆర్.సి. ఆలస్యమవుతున్నా కనీసం పి.ఆర్.సి. కమిటీ కూడా వేయకపోవడం దారుణమని, సకాలంలో పి.ఆర్.సి. ఇవ్వకపోవడంతో పాటు కనీసం మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడం సమంజసం కాదని,
వెంటనే పి.ఆర్.సి. కమిటీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని,గత పి.ఆర్.సి. డి.ఏ. బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని, వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2003 డి ఎస్ సి ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని,పెండింగ్ లో వున్న 4 డి.ఏ.లు వెంటనే ప్రకటించాలని,పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం కాకుండా పదవీ విరమణ చేసిన మరుసటి రోజే ఉద్యోగికి పదవీ విరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో ఎస్టియు నగర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నాయకులు ఫణి భూషణ్, పెద్దన్న, వన్నూరప్ప, విరుపాక్షి గౌడ్, జయరాం నాయుడు, నాగభూషణం నాయుడు, నారాయణస్వామి, నాగభూషణ, రాజన్న, రామకృష్ణ, శ్రీనివాసులు, రామానుజన్, మధు, సంజప్ప, ఇందాదుల్లా, జయరాజ్ శ్రీనివాసులుశెట్టి నాగరాజు, రమేష్, సరిత ప్రతిమ శ్రీదేవి భవాని వేలాంగణి శోభకుమారి, లక్ష్మి శోభన ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సేవా పురస్కారానికి ఎంపిక...

## గోనబావి పోగునూలు రంగస్వామీ

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామానికి చెందిన పోగునూలు రంగస్వామీ కి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవ పురస్కారాన్ని అందుకున్నారు. వాజపాయి, అద్వాని సేవాట్రస్ట్ యాజమాన్యం వారు గోనబావి గ్రామానికి చెందిన పోగునూలు రుద్రప్ప కుమారుడు రంగస్వామి ప్రముఖ రంగస్థల కళాకారుడు, సామాజిక సేవా కార్యకర్తగా వారి సేవలను గుర్తించి "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం 2026 గాను అందించారని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి అటు రంగస్థల కళకు, ఇటు సామాజిక కార్యక్రమములకు తను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఫిబ్రవరి 22 2026 నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ పురస్కారము ప్రధానం చేయడం జరిగిందని సూచించారు.. ఈ మధ్య కాలములోనే జనవరి 26 ఘనతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోనబావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దేశ నాయకుల చిత్ర పటాలను, కుర్చీలను 50 వేలు రూపాయలు విలువ గల మైకు సెట్టు ను దాతల ద్వారా అందజేసిన తన సామాజిక సేవా తత్పరతకు నిదర్శనంగా ఉందని జిల్లాలోని రంగస్థలం కళాకారులు గ్రామ ప్రజలు ఉపాధ్యాయ బృందం రంగస్వామిని ఘనంగా అభినందించారు. కళా రంగంలో రంగస్థల రంగంలో గత పూర్వం నుండి మా కుల పెద్దలు ప్రముఖ కళాకారుల రంగస్థలం నాటకాలపై అనేక కార్యక్రమాలను నిర్వహించారని పేర్కొన్నారు.



గత దశాబ్దాల కలం నుండి మా పూర్వీకులు కళా రంగంలో కళాకారులుగా రంగస్థలంలో అనేక బయలు నాటకాలు సామాజిక డ్రమాలతో పాటు కళాకారులను కావలసిన కళా పాత్రలు అందించి సమాజంలో అంతరించిపోతున్న కళా రంగ వైభవాన్ని నూతన ఉత్తేజాన్ని నింపుతూ తన కుటుంబంలో ఉన్న తన కుమారులు కూడా వాల్మీకి రామాయణంలో ఆంజనేయులుగా రాముడు గా లక్ష్మణ భరత శత్రుఘ్నులుగా అనేక పాత్రలను పోషించి కళా రంగ నైపుణ్యాన్ని పెంపొందిస్తున్న కుటుంబం గోనభావి గ్రామంలో పొగనులు రంగస్వామి కుటుంబంగా ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కొనీయడుచున్నారు. అంతరించి పోతున్న రంగస్థల కళ కనుమరుగు కాకూడదనే మంచి సంకల్పముతో తన కుమారులు అయిన రెహన్స, ఈశ్వర్, చక్రవర్తి లను కళ రంగంలో బాల కళా కారులుగా తీర్చిదిద్ది, వారు కూడా నరసింహారెడ్డి, పురస్కారము పొందడం మిగుల అభినందనీయం. వీరితో పాటు వేపరాల్ల గ్రామానికి చెందిన పరమేశ్వర యాదవ్, కూడా నరసింహ రెడ్డి, సేవా పురస్కారము దక్కించుకోవడం అభినందనీయం. అందులకు రంగస్వామి, చిరంజీవులు రెహన్స్, ఈశ్వర్, చక్రవర్తి మరియు పరమేశ్వర్ యాదవ్, శ్రీవాజపాయి, అద్వానీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు పీరారెడ్డి బి ఎస్. నారాయణరెడ్డి హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. దశాబ్దాల కాలం నుండి కళా రంగ నైపుణ్యం లో అనేక వేషధారణలు వేసి కళా నైపుణ్యాన్ని గుర్తుచేస్తూ సమాజంలో కళా రంగం అంతరించిపోకుండా తన వంతు బాధ్యతగా కళా రంగం కోసం తన కుటుంబమే ఒక నిదర్శనంగా నిలబడడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గాయకులు కళా రంగ నిపుణులు పేర్కొనుచున్నారు. కళా రంగ నైపుణ్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆవార్డుల ను అందుకున్న గోనబావి పోగునూలు రంగస్వామి కుటుంబం పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకే వస్తువుల మార్పిడి వ్యాపారం

## స్వచ్ఛ రథం ప్రారంభంలో ఎంపీడీఓ కొండన్న



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమమే " స్వచ్ఛ రథం" అని ఎంపీడీఓ కొండన్న తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆయన ఎంపీపీ విద్యావతి, జడ్పీటీసీ హెన్నే మల్లికార్జున, వైస్ ఎంపీపీ ఆరుణ్ కుమార్, తహసీల్దార్ నాగరాజుతో కలిసి శనివారం ఆయన స్వచ్ఛరథం ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వ్యర్థంగా ఉన్న ప్లాస్టిక్ వస్తువులను స్వచ్ఛరథం నిర్వాహకుడికి ఇచ్చి బిస్కెట్ పాకెట్లను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో ఉన్న పొడి చెత్త, ప్లాస్టిక్, గాజు, ఈ -వ్యర్థాలు ఇచ్చి, అందుకు సంబంధించిన బరువుకు తగ్గట్టుగా వెలకట్టి, ఆ ధరకు సరిపడా నిత్యావసర వస్తువులను మార్పిడి చేసుకోవచ్చని తెలిపారు. అంతేగాని ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవన్నారు. చెత్త నిర్వహణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ " స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర" లక్ష్యంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఎండీఎస్ పథకానికి ఇచ్చిన వాహనాన్ని సమకూర్చికుని రూ.10 వేలు డిపాజిట్ చేసిన వ్యక్తికి ఈ స్వచ్ఛ రథం బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ రథం నిర్వాహకుడికి ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వడం తో పాటు రోజుకు 250 కిలోలకు పైగా వ్యర్థాలు సేకరిస్తే కమీషన్ ఇస్తుందన్నారు. వాహన మరమ్మత్తులు, డీజిల్ అతనికే సంబంధం అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికే ఈ స్వచ్ఛరథం కార్యక్రమం అన్నారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, ఈఓపీఆర్డీ మురళీ కృష్ణ, ఏపీఓ రవి, వెలుగు ఏపీ గోవిందప్ప, కో ఆప్షన్ సభ్యులు దిలావరుల్లా, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకు మాత్రమే పరిశుభ్రత, వీధిలో చెత్త పర్వతాలు



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ పరిశుభ్రతకు నిదర్శనంగా నిలవాల్సిన కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ప్రస్తుతం చెత్తకుప్పల తో పేరుకుపోయి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతుంది. ప్రధాన రహదారుల నుంచి అంతర్గత కాలనీల వరకు ఎక్కడ చూసినా చెత్త మైదానాలు కనబడుతున్నారు. నిండిపోయి రోజులు గడిచిన తొలగింపు నాకు లేకపోవడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షణ కోరుతున్నారు.

# భారత జాతి ప్రయోజనాలు కాదని.. పార్టీ కార్యాలయాలపై దాడులా?

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భారత జాతి ప్రయోజనాలను కాపాడమంటే పార్టీ ఆఫీసుల మీద దాడులు చేయడం సిగ్గు చేటని , మోడి దేశాన్ని అమ్ముతున్నాడంటే దేశ ద్రోహమా? అని రాయదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయాల పై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్దమన్నారు. ప్రధానమంత్రిని విమర్శించడం అంటే దేశాన్ని విమర్శించడం కాదని ప్రధానమంత్రి విధానాలను విమర్శించడం అని హితవు పలికారు. రాజకీయ భేదాభిప్రాయాల పేరుతో హింసకు పాల్పడడం తగదని, అది ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించే చర్య అన్నారు. అమలు కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను అరికట్టే విధంగా బీజేవైఎం యువకులు పోరాటం చేయాలి గాని పార్టీ కార్యాలయాలపై దాడులు కాదని హితవు పలికారు.

# గ్రామాల్లో పారిశుభ్రత సంపూర్ణ పారిశుద్ధ్యత కోసం 15 ట్రై సైకిల్ పంపిణీ..

**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛ గ్రామ స్వచ్ఛతే దేశ్ లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆర్థిక సహాయంతో టిడిపి నాయకుల నాయకత్వంలో స్వచ్ఛరథం ప్రారంభించారు. మండలమునకు పంపిణీ చేసిన 15 ట్రై సైకిల్స్ డస్ట్ బిన్నులు సంబంధిత పంచాయితీ అభివృద్ధి అధికారులకు పంపిణీ అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న ,గిరి మల్లప్ప, సదాశివ, వీరాపురం సర్పంచ్ నాగరాజు, బేలోడు సంజీవ, గలగల రాజు , మారంపల్లి , రామాంజనేయులు ,వి జయరాములు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎమ్ భవాని మండల అధ్యక్షులు డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, గుమ్మగట్ట మరియు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ చిన్న రాయుడు, మరియు మండల యందు పనిచేయుచున్న పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ పాల్గొన్నారు.



# గ్రామ అభ్యుదయమే దేశ అభ్యుదయం




**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండలంలోని ప్రతి గృహస్థుడు స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బారెన్ సాహెబ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న గృహస్తులు నిరుపయోగంగా ఉన్న వస్తువులను స్వచ్ఛ రథం దగ్గరికి తీసుకు వస్తే వాటికీ ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు నిర్ణయించి ఆ మొత్తాన్ని గృహ వినియోగ వస్తువులు అందజేస్తారని దీన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాలతో పాటు గృహాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామంలో ఈ కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనిని సర్పంచులు పంచాయితీ కార్యాలయ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు ప్రతి గృహానికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీదేవి మరియు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మరియు పంచాయతీ కార్యదర్శులు స్వచ్ఛరథం నిర్వాహకులు రాజారెడ్డి మరియు చంద్ర పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యం

## చెత్తను తగ్గిద్దాం.. ఆరోగ్యాన్ని పెంచుదాం

## పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్యానికి పునాది

## అపరిశుభ్రత అనారోగ్యానికి ఆహ్వానం

**కుందుర్పి మేజర్ న్యూస్:** గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలంతా ఆరోగ్య జీవనం సాగించవచ్చని ఎంపిడిఓ లక్ష్మీ శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్రములో లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర థీమ్ జీరో వేస్ట్ లిటర్ గోవేర్నెన్స్ కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బహిరంగ మలమూత్ర విసర్జన మనేధం మరుగుదొడ్లను వాడదామని నినాదంతో గ్రామంలో పెద్దలు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో లక్ష్మి శంకర్ గ్రామంలోని సామూహిక పరిశుభ్రత పరిశీలించి అక్కడ ఉన్న చెత్తను తీసివేయించారు. పరిసరాల పరిశుభ్రత గురుంచి అవగాహన కల్పించారు అదేవిధంగా ఇంటింటికి వెళ్లి కొన్ని ప్రదేశాలలో పరిశుభ్రత పరిశీలించారు. ఎంపిడిఓ లక్ష్మి శంకర్, డై ఎంపీడీవో నరసయ్య యు ఆర్ డి రామాంజినేయులు కార్యాలయ సీనియర్ సహాయకులు వంశీ కృష్ణ అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి యల్లక్క స్వచ్ఛ భారత్ ఆర్ సి పి నాగేంద్ర, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, వెలుగు సీసీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# భారత జాతి ప్రయోజనాలను కాపాడమంటే పార్టీ ఆఫీసుల మీద దాడులు చేస్తారా?

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం పై దాడి చేసిన బిజెపి ,ఆర్ఎస్ఎస్, బీజేవైఎం గుండాల పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వామపక్ష, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దాడి నిరసిస్తూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత పోలీసుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎస్పీ కార్యాలయం ప్రధాన ద్వారం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ, ఎన్ఎస్ఈ వై రాష్ట్ర కార్యదర్శి నరేష్ యనమల మాట్లాడుతూ ఈ దేశంలో 12 సంవత్సరాల బిజెపి పాలనలో భారత దేశ ఖ్యాతి జాతి భారత జాతి ప్రయోజనాలని ఈ దేశ ప్రధాని మోదీ అగ్ర రాజ్యానికి తాకట్టు పెడుతున్నారంటూ నిరసన తెలియజేస్తే పార్టీ ఆఫీసుల మీద తాడులు చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ దేశంలో రైతులు గిట్టుబాటు ధరలు కావాలంటుంటే వారి గోడు పట్టించుకోని మోదీ అమెరికా నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటూ వారికి వేయాల్సినటువంటి దిగుమతి సుఖాన్ని సున్నా చేస్తారు ఇదేమని ప్రశ్నించిన వాళ్లని దేశద్రోహి ముద్రలు వేస్తారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోదీ ఈరోజు ఉన్న ప్రభుత్వ సంస్థల్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న మాట్లాడకూడదు ఇదేనా ప్రజాస్వామ్యం అంటే అని ప్రశ్నించారు. ఎక్కడో ఢిల్లీలో ఏఐ సమ్మిట్ లో యువజన కాంగ్రెస్ నాయకులు మోడీ రాజీ పడ్డారు అంటే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల మీద దాడి చేయడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల కాకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చెప్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి ,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణయ్య ,రాజేష్ ,సంతోష్, చిరంజీవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ ,ఏఐఎస్ఎఫ్ నాయకులు మంజునాథ్, నాని, సమీర్ సాయి, అరవింద్, రాకేష్, కార్తిక్ ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల వాసు, షాకీర్, శర్మాస్ వలి, జిల్లా అధ్యక్షులు ఓబులేసు, ప్రధాన కార్యదర్శి నవీన్ వినోద్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# బాలాజీ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు.. 86 మంది ఎంపిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శనివారం ఘనంగా ప్రాంగణ నియామకాలు (ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్) నిర్వహించబడ్డాయి. ఈ నియామకాల్లో మొత్తం 86 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్, హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు పాల్గొన్నాయి. బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థుల కోసం క్వాలిటీ అష్యూరెన్స్ (క్యూ.ఏ.), క్వాలిటీ కంట్రోల్ (క్యూ.సీ.), కెమిస్ట్, టెక్నికల్ అనలిస్ట్, క్వాలిటీ అనలిస్ట్ తదితర ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. బి. ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డా. టి. రాజవర్ధన్ ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ డా. జె.టి. రుద్ర , ప్రాంగణ నియామాదికారి భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలను క్యాంపస్‌కు ఆహ్వానించి మరింత మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యాజమాన్య ప్రత్యినిది . శ్రీకాంత్ రెడ్డి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యు ఎఫ్ ఎస్.కు ప్రజలు సహకరించాలి..

## మున్సిపల్ కమిషనర్ ఎం యశ్వంతరావు

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ప్రజలు సరైన డాక్యుమెంట్స్, స్వర్ణ వార్డ్ సెక్రెటరీస్ కు అందించి సహకరించాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యు ఎఫ్ ఎస్ ఈ క్రింది వాటిలో కీలక పాత్ర పోషిస్తుందిని మున్సిపల్ కమిషనర్ ఎం యశ్వంతరావు అన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులను ఖచ్చితంగా గుర్తించడం, సంక్షేమ పథకాల కవరేజీలో అంతరాలను తగ్గించడం, ప్రభుత్వ కార్యక్రమాల ప్రణాళిక పర్యవేక్షణను మెరుగుపరచడం, పారదర్శకత జవాబుదారీతనం పెంచడం అన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా సమగ్రమైన, ఖచ్చితమైన సమగ్ర కుటుంబ-స్థాయి డేటాబేస్‌ను సృష్టించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను ప్రారంభించింది. ఈ మైలురాయి చొరవ అర్హత కలిగిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవడం, పారదర్శకత సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కుటుంబ కూర్పు, సామాజిక-ఆర్థిక స్థితి, విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం, ఉపాధి సంక్షేమ పథకాల కవరేజీకి సంబంధించిన డేటాను ఒకే ఏకీకృత వేదిక కింద ఏకీకృతం చేస్తుంది. సమగ్ర విధానం నకిలీని తొలగిస్తుంది, సేవా బట్వాడా మెరుగుపరచబడుతుంది సాక్ష్యం ఆధారిత విధాన రూపకల్పనను బలోపేతం చేస్తుంది.

ఖచ్చితత్వం నిజ-సమయ ధ్రువీకరణను నిర్ధారించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శిక్షణ పొందిన క్షేత్రస్థాయి స్వర్ణ వార్డు కార్యదర్శుల మద్దతుతో ఇంటింటికీ డేటా సేకరణ ద్వారా సర్వే నిర్వహించబడుతుంది. సరైన సమయంలో పౌరులు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధికి సంక్షేమ ప్రయోజనాలను చివరి మైలు వరకు అందించడానికి కట్టుబడి ఉంది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రజా-కేంద్రీకృత, సాంకేతికత ఆధారిత పాలన వ్యవస్థను నిర్మించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. కావున, నగర ప్రజలు స్వర్ణ వార్డు కార్యదర్శులు మీ కుటుంబసభ్యులను సంప్రదించినప్పుడు సరైన సమాచారాన్ని అందించి సర్వే పూర్తి రావడానికి సహకరించాలని కమిషనర్ ఎం యశ్వంత రావు తెలిపారు.

# వైయస్సార్ సీపీ రాష్ట్ర బీసీ కార్యదర్శిగా అన్నేరి ఆది



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తించి సమోచిక స్థానం కల్పించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్ర బీసీ కార్యదర్శి అన్నేరి ఆదినారాయణ పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం చెందిన రాష్ట్ర బీసీ కార్యదర్శిగా ఆదిని వైస్సార్సీపీ నియమించింది .ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తమపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శింగనమల సమన్వయకర్త డాక్టర్ శైలజనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పోరాటాల ద్వారా సాధించుకున్న మహిళా చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం నగరంలో ప్రగతిశీల మహిళా సంఘం అనంతపురం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జ ఈ సమావేశానికి ఎం లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, వేధింపులు, తెలుగు పెరిగిపోతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చిన నేరాలు మాత్రం తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నూతన కమిటీని 14 మందితో ఎంపిక చేశారు. జిల్లా కన్వీనర్ గా బీ వరలక్ష్మి, కో కన్వీనర్ గా శ్యామల, కుల్లాయమ్మ, వరలక్ష్మినీ ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.




# ప్రకృతి సాగు పై రైతులకు అవగాహన

**అనంతపురము మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు చీఫ్ టెక్నాలజీ ఇనోవేషన్ ఆఫీస్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మా నాయక్ ఆదేశాలు మేరకు శనివారం కళ్యాణదుర్గం డివిజన్ కళ్యాణదుర్గం మండలం పాలవాయి యూనిట్ మల్లాపురం గ్రామం లో కే. లీలావతి రైతు పొలంలో రూతుపవనాలకు ముందే ప్రకృతి వ్యవసాయ పద్ధతి పంటల సాగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదం , అనుములు ,కందులు, సజ్జలు ,గోరుచిక్కుడు అలసందలు, పత్తి విత్తనాలు , 20 రకాలు 5% బయోడైవర్సిటీ కోసం విత్తనాలు కు బీజామృతం, ఘనజీవామృతం, బంక మట్టి, బూడిద, తగినంత నీళ్లు వేసుకొని విత్తన గుళికలు తయారు చేసి ఘనజీవామృతం పొడిలో విత్తన గుళికలు కలుపుకొని లైన్ షోయింగ్ ద్వారా పంటను విత్తు వేసుకున్నారు. ఈ విధమైన పద్ధతిలో సాగు చేయడం వల్ల చేయడం వలన ఉపయోగం వర్షం లేటుగా వచ్చిన, తక్కువ వర్షం పడిన తేమ శాతం ఉంటుంది, విత్తనాలు భూమి నుంచి సంక్రామించే వ్యాధులు, చీమలు బెండదా నుండి రక్షణ కవచం గా ఉండి,వర్షం పడినప్పుడు విత్తనాలు మొలక శాతం బాగా వస్తుంది నేల బాగా సారవంతం పెరిగి భూమిలో కార్బన్ శాతం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గుతుంది, నేల సారవంతం అవుతుంది, దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు లీలావతి శివశంకర్ , ప్రకృతి వ్యవసాయం క్యాడర్స్ ప్రమీలమ్మ , ఓబులేసు, నారాయణ , అంజినమ్మ , అరుణమ్మ రామాంజినేయులు, మారెక్క పాల్గొన్నారు.



# ప్రముఖ కంపెనీల్లో అనంతలక్ష్మి విద్యార్థుల నియామకాలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో టాటా ఎలక్ట్రానిక్స్, అథెర్ ఎనర్జీ , విప్రొన్ , ఫోస్కన్, 10,000 కోడర్స్ కంపెనీల ప్రాంగణ నియామకాలు అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ నియామక ప్రక్రియకు కళాశాలకు చెందిన చివరి సంవత్సరం బిటెక్ కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలెక్ట్రికల్, మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు 400 మంది హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుటాల శ్రీనివాసులు తేలియజేసారు. ఈ కంపెనీలకు చెందిన టెక్నికల్ హెచ్ ఆర్ మేనేజర్ లు వివిధ రౌండ్ల (వ్రాత పరీక్ష, బృంద చర్చ, టెక్నికల్, హెచ్ ఆర్) ద్వారా విద్యార్థులకు నియామక ప్రక్రియను నిర్వహించారు. వీరిలో 150 మంది విద్యార్థులను ఎంపిక చేశారని వీరికి 2.4 నుంచి 6 లక్షల వరకు రూపాయల వార్షిక వేతనంను కంపనీ ప్రతినిధులు ప్రకటించారని కళాశాల ప్రాంగణ నియామకాల, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డాక్టర్ ఎం. సురేంద్ర నాయుడు తెలియజేసారు. అథెర్ ఎనర్జీ కంపెనీలో ఈవి టెక్నాలజీ తో పని చేస్తారని, ఇది వారి భవిష్యత్తుకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు టెక్నికల్, కమ్యునికేషన్ నైపుణ్యాల అభివృద్ధి కోసం కళాశాలలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ నియామక ప్రక్రియలో ఎంతో తోడ్పడింది అని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యం. అనంతరాముడు మాట్లాడుతూ.. కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ప్రముఖ సంస్థలతో సంప్రదింపులు జరిపి, విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రాంగణ నియామకాలలో నియమితులైన విద్యార్థులను కళాశాల చైర్మన్ యం. అనంతరాముడు, వైస్ చైర్మన్ యం. రమేష్ నాయుడు, ప్రిన్సిపాల్ డా. కుటాల శ్రీనివాసులు, ప్రాంగణ నియామకాల, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఎం .సురేంద్రనాయుడు, అధ్యాపకులు అభినందించారు.



## ఘనంగా సన్మానం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులకు కమిటీలో పదవులు రావడంతో వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర జాయింట్ కార్యదర్శి గా నియమితులైన ఎం సి హెచ్ రాజకుమార్, జిల్లా పంచాయతీరాజ్ విభాగం జనరల్ కార్యదర్శిగా నియమితులైన నేమకల్ సర్పంచ్ పరమేష్, జిల్లా బిసి సెల్ కార్యదర్శిగా నియమితులైన హారే సముద్రం లక్ష్మీనారాయణ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ కార్యదర్శిగా ఎంపిక



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ పరమేశ్వర్ కు జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ కార్యదర్శిగా ఎంపికయ్యారు. నన్ను ఎంపికకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిచారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ బార్ కోడ్ సిస్టం విధానంలో బయోమెడికల్ వ్యర్థాలను సేకరించే తీరు పరిశీలిచారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో పరిశుభ్రత ప్రమాణాలు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో వ్యర్థాలను సేకరించే పద్ధతిని పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు విజయకుమార్,షెక్షావలి, మల్లికార్జున, రేష్మపర్వీన్, రమాదేవి, తస్లీన్ తాజ్, అబ్దులరహీం, హుస్సేన్,జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## పరిసరాలు పరిశుభ్రతతోనే సంపూర్ణమైన ఆరోగ్యం

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణమైన ఆరోగ్యం చేకూరుతుందని, ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ తెలిపారు. శనివారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెత్త సేకరణ చెత్త నిర్మూలన అనే అంశంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ వంతు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి విద్యార్థులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తను తొలగించారు. ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి వెంకటరాముడు, ఎం పరమేష్, ఫిజిక్స్ అధ్యాపకులు రాజేష్, గ్రంథాలయం ఉపన్యాసకులు డాక్టర్ రాజశేఖర్, కంప్యూటర్ అధ్యాపకులు ఎం సుధాకర్, కెమిస్ట్రీ అధ్యాపకులు సుజాత, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఓటీపీలు చెప్పి ఎవరు మోసపోవద్దు

### ఖాతాదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు

### బ్యాంక్ మేనేజర్ మణికంఠ

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సైబర్ మోసగాళ్ల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సెల్ఫోన్లకు వచ్చే ఓటీపీలను గుర్తుతెలియని వారికి ఎట్టి పరిస్థితులలోనూ తెలియజేయవద్దని ఏదైనా సమాచారం కోసం బ్యాంకును సంప్రదించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మణికంఠ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ కార్డు లింక్ కాలేదని మీ సెల్ ఫోన్ కు వచ్చే ఓటిపి చెబితే బ్యాంకు లావాదేవీలకు ఇబ్బంది ఉండదని కొంతమంది సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాదారులకు ఫోన్లు చేసి ఓటీపీలు అడుగుతున్నారని అలాంటి వారి విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా వ్యవహరించి సెల్ఫోన్ కు వచ్చే ఏ ఓటీపీలను గుర్తుతెలియని అలాంటి సైబర్ మోసగాళ్లకు చెప్పకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. బ్యాంకు నుండి ఎవరు ఫోన్ చేసినా ఓటీపీలు అడగరని ఇలా ఎవరైనా అడుగుతున్నారంటే వారు



బ్యాంక్ ఖాతాలోని సొమ్మును ఖాళీ చేసేందుకు మోసం చేస్తున్నారని గుర్తించాలన్నారు. బ్యాంకుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదుర్కొంటూ ఉంటే నేరుగా బ్యాంకు వద్దకు వచ్చి సమస్య ను తెలియజేస్తే వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని లేదా బ్యాంక్ అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన సమస్యకు సలహా చెబుతారన్నారు. బ్యాంక్ అధికారుల పేరుతో చేసే ఫోన్లు ఖాతాదారులను మోసం చేస్తున్నారన్న విషయం గుర్తించుకోకపోతే నష్టపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఇకపోతే బ్యాంక్ సేవింగ్స్ కంటే ఫిక్స్ డిపాజిట్లు చేసుకుంటే నెలవారీగా సంబంధిత ఖాతాదారులకు వడ్డీ కూడా వస్తుందని ఏడు రోజుల నుండి మూడేళ్ల వరకు ఫిక్స్ డిపాజిట్లు చేసుకునే వారికి రోజులు నెలలు సంవత్సరాలను బట్టి వడ్డీ బ్యాంక్ ద్వారా అందుతుందని తెలిపారు. ఫిక్స్ డిపాజిట్ చేసుకునే వారికి టాక్స్ వెసులుబాటు కూడా ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ద్వారా ఎల్లవేళలా ఖాతాదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు తనతో పాటు బ్యాంక్ అధికారులు సిబ్బంది సిద్ధంగా ఉంటారని ఖాతాదారులకు అన్ని విధాలుగా మేలు చేకూర్చడం కోసమే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎన్నో ఏళ్లుగా తన సేవలను అందిస్తుందని ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ మణికంఠ తెలిపారు.

### హిందువుల మనోభావాలు దెబ్బతీసింది

## వైసిపి నాయకులు కాదా ?

– వై పి రమేష్

### వైసిపి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి

### – మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నాయకులు

### వెంకటేశ్వర స్వామిని అపవిత్రం చేసిన ఎమ్మెల్సీలకు ప్రజలే బుద్ధి చెప్తారు – గోళ్ళ వెంకటేశులు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** హిందువుల ఆరాధ్య దేవుడు వెంకటేశ్వర స్వామిని అపవిత్రం చేస్తూ, హిందువుల మనోభావాలతో చెలగాటమాడిన వైసిపి పార్టీ నాయకులకు త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని టిడిపి నాయకులు వైపి రమేష్, గోళ్ళ వెంకటేశులు, శర్మస్ వలి, మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి రాజశేఖర్ హితవు





పలికారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పవిత్రమైన వెంకటేశ్వర స్వామి వైసీపీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా, వైసీపీ నాయకులు కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామిని అపవిత్రం చేస్తూ, శాసనమండలిలో ఎమ్మెల్సీ ప్రవర్తించిన తీరును ప్రజలు గమనిస్తున్నారని, వైసీపీ నాయకులకు మరొకసారి రాష్ట్ర రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం కేవలం కల్తీనై విషయాన్ని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు. హిందువుల ఆరాధ దేవుడు పవిత్రమైన వెంకటేశ్వర స్వామి పై అసత్య ప్రచారాలు మానుకోవాలని, పవిత్రమైన వెంకటేశ్వర స్వామి లడ్డును అపవిత్రం చేసి, రాష్ట్ర ప్రజలను, వెంకటేశ్వర స్వామి, భక్తాదులను, హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న దుష్ట ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి నాయకుడు హెచ్చరించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల బుద్ధిని సక్రమార్గంలో పెట్టాలని వెంకటేశ్వర స్వామిని టిడిపి నాయకులు వేడుకున్నారు.

### సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాలు

## చురుగ్గా వ్యవహరించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా సంఘాలు మరింత చురుకుగా వ్యవహరించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ అనుబంధ ప్రజా సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చెన్నారాయుడు జిల్లా నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంక్షేమ పథకాల అమలులో లోపాలు వంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రతి మండలంలో ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేసి, అవసరమైతే ఆందోళనలు నిర్వహించాలని తెలిపారు. పారదర్శకత్వంతో సామూహిక కార్యక్రమాలు చేపట్టి, ప్రజల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సమస్య పరిష్కారానికి నోచుకోని అనేక భూ సమస్యలు,




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి

కనీసం మద్దతు ధర అందక రైతులు వీరితోపాటు కార్మికులు, మహిళలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వీరి యొక్క సమస్యలను గుర్తించి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుల్తాన్, నాగేంద్ర, వజ్రకరూరు కార్యదర్శి అఫ్షేన్ భాష, ఉరవకొండ కార్యదర్శి మోహన్, పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు పెరుగు సంగప్ప, బసవరాజు, నారాయణమ్మ, రమణ, మంచినీళ్ల ప్రసాద్, విద్యార్థి సంఘం నాయకులు చందు, నూర్జహాన్, వనజాక్షి, మలరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సంబరంగా పిల్లల పండుగ ప్రారంభం

- అబ్బుర పరిచిన విద్యార్థుల కళా ప్రదర్శనలు
- గెలుపు ఓటములు సహజం పాల్గొనడమే ప్రధానం
- జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్
- విద్యార్థుల ఆశయ సాధన దిక్సూచిగా అనంత బాలోత్సవం
అనంత బాలోత్సవ కమిటి ఛైర్మన్ ఎస్.షమీమ్ షఫీవుల్లా
విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంత బాలోత్సవం-2026, 6వ పిల్లల పండుగ సంబరంగా ప్రారంభమైంది. శనివారం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఆవరణంలో పిల్లల పండుగ-6 బాలోత్సవ సంబరాలను జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ముఖ్య అతిథిగా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబులు అతిథులుగా హాజరై ప్రారంభించారు. తొలుత జాతీయ పతాకాన్ని, అనంత బాలోత్సవం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అతిథులు తమ సందేశాన్ని వినిపించారు. ఎస్ఎస్‌బిఎన్ వ్యవస్థాపకులు శిరివరం ఆదినారాయణరావు, యుటిఎఫ్ ఉద్యమ నేత ఇమామ్ సాబ్‌ల మైదానం-1లో జానపద కళా ప్రదర్శనలు జరిగాయి. నెల్లూరులో ఇటీవల గంజాయి మాఫియా చేతిలో హత్య కాబడిన పెంచలయ్య ప్రాంగణం-2లో క్లాసికల్ డ్యాన్స్, గంజాయి ముఠా చేతిలో హత్యకుగురైన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ప్రాంగణం-3లో లఘునాటికలు, ప్రాంగణం-4లో దేశభక్తి గీతాలాపన, ఇతర ప్రాంగణాల్లో ఏకపాత్రాభినయం, కర్రసాము వంటి ప్రదర్శనలు జరిగాయి. అకడమిక్ ఈవెంట్స్ వ్యాసరచన, కథా రచన, స్పెల్‌బి, క్విజ్, పద్యం భావం, తెలుగులో మాట్లాడటం, మెమోరి టెస్ట్ వంటి పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం 8 వేల మంది విద్యార్థులు అనంత బాలోత్సవంలో పాల్గొని ప్రదర్శనలు చేశారు. బాలోత్సవం పిల్లలకు చక్కటి వేదిక జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ బాలోత్సవం పిల్లలకు ఓ చక్కటి వేదికని, ఇందులో పిల్లలు పాల్గొని వారి ప్రతిభను బయటపెట్టాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తెలిపారు. బాలోత్సవం ప్రారంభం సందర్భంగా అనంత బాలోత్సవ కమిటీ ఛైర్మన్ ఎస్.షమీమ్ షఫీవుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రారంభ సభలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లల కోసం బాలోత్సవం లాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇందులో పిల్లలు పాల్గొని ప్రతిభ చాటాలన్నారు. గెలుపు ఓటములను పక్కనబెట్టి ఇందులో పాల్గొనడమే ప్రధానంగా భావించాలని సూచించారు. డిఇఒ ఎం.ప్రసాద్ బాబు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి అవసరం అన్నారు. తమలో దాగి ఉన్న కళలను ప్రదర్శించడానికి వేలాది మంది విద్యార్థులు బాలోత్సవంలో పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. అనంత బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీవుల్లా మాట్లాడుతూ పిల్లలు ఎంతో చక్కగా వచ్చి ఇక్కడ ప్రదర్శనలు ఇవ్వడంతో సంతోషంగా ఉందన్నారు. చదువులతో పాటు కళా నైపుణ్యాలను విద్యార్థులు కలిగి ఉన్నారని, వారిని మన వంతుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ జీవితాలను ఎంచుకునేందుకు వీలుగా అనంత బాలోత్సవం భవిష్యత్తులో నిలువనుందని తెలిపారు. అనంత బాలోత్సవం రాష్ట్ర కమిటీ నేత మురళీకృష్ణ మాట్లాడుతూ బాలోత్సవానికి జిల్లాలో చక్కటి ఆదరణ లభించడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం రోజున అనంత బాలోత్సవం జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాల కరస్పాండెంట్ నిర్మలమ్మ, ప్రిన్సిపాల్ సరిత, సామాజిక వేత్త రవికాంత్ రమణ, రెడ్స్ భానుజా, అనంత బాలోత్సవ కమిటీ సభ్యులు ఏజి.రాజమోహన్, పరమేష్, షేక్ రియాజుద్దీన్, గోవిందరాజులు, లింగమయ్య, కోటేశ్వరప్ప, దేవేంద్రమ్మ, సరళ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. బహుమతులు ప్రధానోత్సవం అనంత బాలోత్సవం-6 తొలి రోజు పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంత బాలోత్సవ కమిటీ నాయకులు కోటేశ్వరప్ప అధ్యక్షతన నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి అనంత బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీవుల్లా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి, సభ్యులు రమణయ్య, కోటేశ్వరప్ప, గోవిందరాజులు, లింగమయ్య, నాగేంద్ర, చిత్తప్ప, దేవేంద్రమ్మ, సరళ, సుబ్బరాయుడు, న్యాయ నిర్ణేతలు వెంకట సుబ్బయ్య, కత్తి విజరు కుమార్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.







## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర”పై కార్యక్రమం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నిర్వహించిన “స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర” కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈవో జి.శివ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. మండల అధికారులు మరియు గ్రామ ప్రజలతో కలిసి బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆఫీస్ ప్రాంగణం నుంచి గ్రామ పంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో పొడి చెత్త సేకరించడానికి 4 స్వచ్ఛ రథాలను 4 మండలాల్లో గత జనవరి నెలలో ప్రారంభించారు. మరియు ఈ నెలలో 16 స్వచ్ఛ రథాలను స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా 16 మండలాల్లో ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉత్పత్తి అయ్యే ముఖ్యంగా పొడి వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన స్వచ్ఛ రథం ద్వారా పొడి చెత్తను సేకరిస్తూ వాటికి బదులుగా తగిన నగదుకు నిత్యావసర సరుకులు అందచేయడం జరిగింది. పూర్వ కాలంలో ఉన్న వస్తువుల మార్పిడి విధానాన్ని ప్రేరణగా తీసుకుని, గ్రామస్థులు తమ ఇళ్లలోనే చెత్తను తడి -- పొడి వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకునేలా ప్రోత్సహించడమే దీని ప్రధాన లక్ష్యమని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజ నాయుడు తెలిపారు. గ్రామాలలో పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో నాగరాజు ఎంపీడీవో సల్మాన్ రాజ్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, డిప్యూటీ ఎంపీడీవో సదా శివ,ఏపీఓ సుజాత పంచాయతీ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కేశన్న ఓబుల పతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షా కేంద్రాలలో

### మౌలిక వసతులు కల్పించాలి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఈ నెల 23వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతుండడంతో పరీక్ష కేంద్రాలలో విద్యార్థులందరికీ మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు కోరారు. ఈ సందర్భంగా దగ్గుపర్తి చందు ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష రాసేందుకు సరైన తరగతి గదులను, త్రాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గదులలో ఫ్యాన్లు, విద్యుత్ దీపాల సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష రాసేందుకు వివిధ గ్రామాల నుండి, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఆటోలలో వచ్చే విద్యార్థులు పరిమితికి మించి ఎక్కకుండా సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఆటో డ్రైవర్లకు పోలీసు వారు సూచన ఇవ్వవలసిందిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కోశాధికారి రాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రఘు, నాయకులు మన్సూర్ వలి, వన్నారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.









## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే సురేంద్రబాబు

### వివాహ వేడుకల్లో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్::** బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అమర రామ్మోహన్ చౌదరి ఆహ్వానంతో పట్టణంలోని శ్రీనివాస కళ్యాణం మంటపంలో నూతన వధూవరులు భార్గవ్, అలేఖ్య వివాహ రిసెప్ష వేడుకల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఎమ్మెల్యే సురేంద్రబాబు నిండు నూరేళ్లు భగవంతుని దయతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో ప్రజలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు మమేకమై రిసెప్షన్ విందు లో ప్రజలతో కలసి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అవినాష్ చౌదరి, వై పి రమేష్, మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్ చౌదరి, గోళ్ళ వెంకటేశులు, రాజశేఖర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





